

సంత్ నిరంకారి
₹ 10/-
ఫిబ్రవరి 2014 ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక విడిప్రతి వెల రూ.10/-
SANT NIRANKARI FEBRUARY 2014
Let's value
human values

# SANT NIRANKARI TELUGU
# సంత్ నిరంకారీ

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

**FEBRUARY 2014** (వివిధ 12 భాషలలో ముద్రింపబడుతున్నది)

**సంపుటి : 16** **సంచిక : 2**

EDITOR
**Dr. K. GOPALA KRISHNA**

PUBLISHER
**MOHINI AHUJA**

**SANT NIRANKARI MANDAL**
6-2-970, Khairtabad,
Hyderabad - 500 004
Ph : 23317679

**C.L. GULATI**
MEMBER INCHARGE
MAGAZINE DEPARTMENT
Sant Nirankari Mandal
Delhi - 110009
Phone : 011-47660200/224-225
Fax : 47660300
Website : http:www.nirankari.org
E-mail : patrika@nirankari.org
snm@nirankari.com
Helpline : 011-47660360

**DTP & PRINTED AT**
**SRI LAKSHMI GRAPHICS**
Chikkadpally, Hyderabad
Ph: 040-66662976

**Each Copy : Rs. 10/-**

**ANNUAL SUBSCRIPTION**
India / Nepal - Rs. 100/-
THREE YEARS SUBSCRIPTION-Rs.250/-
10 YEARS Rs. 600
Asia / Middle East - Rs. 600/-
England : £12 Europe : ε15
America : $20 Canada / Australia $25

**LIFE SUBSCRIPTION (20 Yrs.)**
India / Nepal - Rs. 1000/-
Asia / Middle East - Rs. 8000/-
England : £150 Europe : ε200
America : $250
Canada & Australia $ 300

Single Copy Rs. 10/-


## విషయసూచిక


**సంపాదకీయం**
ఏకత్వము –కె.గోపాలకృష్ణ ...2
ఆశీర్వాదము - నిరంకారీబాబా...3
**శ్రీ గురువచనామృతం** - సద్గురు నిరంకారీ బాబాజీ .....4

1. **వ్యాసాలు**
ఆధ్యాత్మిక మేలుకొలుపు 66వ సంత్ సమాగం - కె. సుశీల ...11
జాగృతి పొందు - ఎమ్. లలిత....15
సహన శీలత - కె. శాంత.... 16
సుక్తులు - మారం వేణుగోపాల్ ....17
భక్తి పర్వము యొక్క విశిష్ఠత - రజియా ....18
తోటమాలి మొగ్గలు - శ్రీ లక్ష్మి...21
ప్రేరణాదాయక ప్రసంగం - బాస్కర్....22
పంచప్రమాణాలు - పంచగుణాలు –కె. రాజేశ్వరి....23
విశ్వశాంతి ప్రార్థన –దాట్ల విజయకుమారి.....25

2. **భక్తిగీతం**
హరదేవుని పుట్టిన రోజు –కె. సూర్యకళ...26
సాధుపురుషులతో - సూర్యకళ .....27
పిల్లలూ దేవుడూచల్లనివారే –సి. హెచ్. జ్ఞానేశ్వరి....28
నీవు లేక వీణా - సి. హెచ్. జ్ఞానేశ్వరి....29

3 మానవుడు మహోన్నయడు కావాలంటే గురువు అవసరమా? - జి.యం. రావు....30
శ్రీ జి.యం. రావు బ్రహ్మలీనం ....31

4. **వార్తావిశేషాలు**
నెలివాడలో మినీ సమాగం - ఒక రిపోర్ట్ - బి. రత్నాకర్....32
66వ సంత్‌సమాగము మొదటి రోజున మానవజాతికి సందేశము : సద్గురు బాబాజీ ద్వారా " మానవత్వపుగుణాలను (విలువలను) అలవరచుకుందాం" - పి.వి. రావు....33
నిరంకారీ బాబా హరదేవ సింగ్ జీ గారు మహాత్మాగాంధీ సేవా మెడల్ ద్వారా సన్మానించబడినారు. - పి.వి. రావు....34

5. నిరంకారీ మండల్ మూల సిద్ధాంతాలు .... 35

6. **బాల వేదిక**
వృక్షము మరియు కట్టెలమ్ముకునే మనిషి –ప్రేరక ప్రసంగం - రాధేలాల్ నవచక్ర్ ....36


**రచయితల భావాలతో సంపాదకుడు ఏకీభవించడం తప్పనిసరికాదు.**

సంపాదకీయం

**పరమాత్మని అనుభూతి తోనే వస్తుంది.**

# ఏకత్వము

పరంపిత పరమాత్ముని అనుభూతి చేతనే ఏకత్వభావంతోనే వుండగలుగుతాము. ఒక్కని తో కలవకుంటే ఐక్యత అసంభవము. ఇతనితో అనుభూతి చెందుతూ జీవితపు ఒక్కొక్క క్షణము గడపాలి. ఇతడే సుదృఢమైన ఆధారం. అన్నిటికన్నా వేరుగా వుంటూ మరియు అతీతంగా వున్నదే పరమ అస్తిత్వము. దీనితోడు వుంటేనే ఇహలోకము మరియు పరలోకము సుఖవంతం అవుతాయి. ప్రకృతిలోని ఏవస్తువైనను చిరకాలము వుండేది కాదు. ప్రతి వస్తువు మార్పు చెందుతుంది. కాని పరమాత్మ ఏమార్పు చెందదు. ఈ ప్రభువుతోని సంబంధం, కలపివుంచితే జీవితపు ప్రతి శ్వాస సార్థకం అవుతుంది. ఇతనితో గడిపే, జీవితమే ఆనందం కల్గిస్తుంది.

జగతిలోని మానవుల మనసులలో ఇటువంటి భావాలు కలగాలి. మరియులోకంలోని సకలజనులు సమర్పణ భావంతోపాటు సమైఖ్యతని జీవనాధారం చేసుకొని చరించాలి. అందుచేత మహాపురుషులు అజ్ఞానన్ని దూరం చేసుకొని చరించాలి. ఈ జ్ఞాన జ్యోతి ద్వారా, ఈ కారణం వలన సత్యబోధని పొందుచున్నారు. స్వ నిజ గుర్తింపు లభిస్తుంది. సకల వస్తువుల గుర్తింపును మించి స్వ ఆత్మ గుర్తింపు శ్రేష్టమైనది. జాతి గుర్తింపు కాదు మతము మౌఢ్యము గుర్తింపుకాదు. ప్రాంతీయవాద గుర్తింపుకాదు, వర్గముల గుర్తింపు కాదు, భాషలదికాదు, సభ్యతలది కాదు, దేశాలది కాదు, మహా ద్వీపాలదికాదు, మిగతా గుర్తింపు లన్నీ శిథిలమైపోతాయి. మన నిజమైన గుర్తింపు, ఏకత్వపు గుర్తింపు స్థాపించ బడుతుంది.

– సద్గురు బాబాహరదేవసింగ్ జీ

– కె. గోపాలకృష్ణ

**పరోపకారాయపుణ్యాయ పరపీడన - పాపాయ - వేదోక్తి**

**ఇతరులకు మేలు చేయుటకు మించిన**

**పుణ్యము లేదు ఇతరులను పీడించుటను మించిన**

**పాపంలేదు (రామచరిత మానస్) సంత్‌తులసీదాస్**

# ఆశీర్వాదము

పరమాత్మ అనేక నామములతో తెలయబడుతున్నాడు. దీని అర్థం పరమాత్మడు అనేకం అని కాదు. ఈ పరమ అస్థిత్వం ఒక్కడై వున్నాడు. ఈ ఒక్కడి అనుభూతి చేత ఏకత్వభావం కలిగి వుండాలి. ఈ ఒక్కడిని ఒక్కడిగానమ్మితేనే ఏకత్వ భావం దృఢమౌతుంది. నేడు భూమండలం పై ఇటువంటి ఏకత్వాన్ని సాకారం చేసే అవసరం ఎంతో వుంది. కాని మానవుడు లౌకిక కార్యాలలో వుంటూ ఈ వైపు ధ్యానమియ్యకుండా పూర్తిగా సంలగ్నమైయ్యాడు.

ప్రకృతిలో భిన్నత్వం వుంది. ఒకచోట సాగరము, ఒకచోట పర్వతాలు ఒక చోట జలపాతాలు ఒకచోట ఎడారి ఈ విధంగా సభ్యతలు, సంప్రదాయాలు భాషలు వస్త్రధారణ, మరియు విభిన్న మతాచారములు. ఒకపూల సెజ్జలో అమర్చబడిన వివిధ పుష్పాలు వలె వున్నాయి. ఈ అనేకత్వము. అభిషాపం కాదు ఎవరైతే ఈ ఒక్కరిని తెలుసుకున్నారో వారు ఏకత్వంతో నిండివుంటారు.



ఈ ఏకత్వము అనేక రూపాలలో ప్రత్యక్షంగా పొందగలుగుదుము. ఇది లోకానికే ఉపదేశంకాదు. ఏకత్వాన్ని ఇంటినుంచే ప్రారంభించాలి. పరస్పరంగా పెంపొందిచాలి. పరస్పరం అడుగులో అడుగు వేయాలి. అప్పుడే ఈ ఏకత్వాన్ని సంఘీభావాన్ని ఈజగతిలో స్థాపన జరుగుతుండటం చూడగలము. నిరంకారప్రభువు కృప చూపుగాకా ఈ ఏకత్వం సఫలమగు గాకా, మానవులు గృహ పరివారాలలో, సమాజాలలో,దేశాలలో ఏకత్వాన్ని సజీవరూపంగా గాంచగలగాలి. అందరు – పరస్పరంగా కలిసి – మెలసి ఏకత్వభావంతో వుంటూ, ఈ భువిని దివిగా సుందరంగా తీర్చిదిద్దుతూ ముందుకు సాగాలి.

**మానవత్వానికి దాసుడు**
**హరదేవసింగ్**
**నిరంకారీబాబా**

# శ్రీ గురువచనామృతం

*- సద్గురు నిరంకారీ బాబాజీ*

హృదయంలో బాధను పంచే మరియు ప్రేమను యిచ్చే భావముండాలి.

23 నవంబర్, 2013, (శనివారం) నాడు 66వ, వార్షిక సంత్ సమాగపు శుభ సందర్భాన సమావేశమైన లక్షలమంది జనసమూహాన్ని సంబోధిస్తూ సద్గురుబాబాహరదేవ సింగ్ జీ మహారాజ్ యీ విధంగా ప్రవచించారు సాధుసజ్జనులారా, ప్రేమతో అనండీ. ధన్‌నిరంకార్ జీ.

సాధువులారా గత సంవత్సరం నవంబర్ యొక్క మొదటి వారములో ఈ సమాగము ఈ మైదానాలలోనే ఏర్పాటు అయింది. ఈ మైదానాలలోనే ఇటువంటి సమాగాలు జరుపబట్టి దాదాపు 25-26 సంవతసరాలు గడిచిపోయాయి. సంత్ సమాగాల చరిత్ర చూసినట్లైతే ఎక్కడో ఈ ద్‌గాహ్ నుంచి ఆరంభం అయినది. నిరంకారీ కాలోనీ మైదానాలలో, తరువాత రాంలీలామైదానంలో ఎన్నో సంవత్సరాలు సమాగాలు జరుపబడుతూనే వున్నాయి. 1960 మరియు 1970 మద్య తరువాత లాల్‌ఖిలావెనుక దానికి ముందు ఒకసారి ఇండియాగేట్ వద్దకూడా సమాగం జరిగింది. మరల లాల్‌ఖిలావెనుక, శక్తిఘాట్ మొదలగు మూడు మైదానాలలో యీ సమాగం ఏర్పాటయింది. దాని తరువాత 1988లో ఇక్కడికి షిఫ్ట్ అయింది. అప్పటినుంచి వరసగా ప్రతి సంవత్సరము సంత్ సమాగం రూపం విస్తరిస్తూ వెళుతుంది. అచ్చట స్వర్గీయ వాతావరణం అవుతుంఇ. ప్రేమ మరియు శ్రద్ధకొరకు.

మీరందరు ఇక్కడికి షిఫ్ట్ అయింది. అప్పటి



ప్రతి సంవత్సరం సంత్ సమాగం రూపంలో విస్తరిస్తూ వెళుతుంది. అచ్చట స్వరతుల్య వాతావరణం అవుతుంది. ప్రేమ మరియు శ్రద్ధ కొరకుమీరందరు సుదూర ప్రాంతాలనుంచి తరలివచ్చారు. గత వర్షపు సమాగం నుంచి ఈ సమాగపు మధ్యలో దాసునికి శీతాకాలంలో డిసెంబర్ లో యూరోప్ వెళ్ళే అవకాశం కలిగింది. దాని తరువాత మహా రాష్ట్ర, ఉత్తరాఖండ్ ఉత్తరప్రదేశ్ గుజరాత్ బీహర్, హిమచల ప్రదేశ్ హరియాణా, పంజాబ్ మొదలగు ప్రాంతాలలో గూడా వెళ్ళే అవకాశం కల్గినది. వేసవిలో మరల మూరోప్, ఉత్తర అమెరికా కెనడాకి వెళ్ళే అవకాశం



లభించింది. అన్ని ప్రాంతాలలో ఈ భావాన్ని మనసులో నిలుపుకొని తమ సంసారిక, పరివారిక, సామాజిక బాధ్యతల్ని నెరవేరుస్తూ భక్తితో నిండిన జీవితం గడుపుతున్నారు. మనవారిని western countries (పశ్చిమదేవాలు) అని చెప్పుకుంటాము. అచ్చటి కూడా వారు యీ విలువలను గౌరవించుచున్నారు. మిషన్ లో Youth (యువ) శబ్ధాలు నేడు సమాజంలో ఎలా చరించు చున్నది. దానికి భిన్నంగా వీరి ఆలోచన వీరి (దృష్టి కోణము) మరియు భావాలు అచ్చట కూడా ఈ విధంగానే భాగస్వాము లౌతారు.

ఈ సంవత్సరం వడోదరాలో గుజరాత్ ప్రాంతీయ సమాగం అయింది అచ్చట Event organize (కార్యక్రమ ఏర్పాటు చేయబడింది. అచ్చట కూడా Runfor Oneness (ఏకత్వం) పరుగు విషయాన్ని వివరింపబడింది. అది నేటిలోకానికి అవసరమైనది. చిన్నా భిన్నమైన, ఏదైతే Fragmentation (ముక్కలైన) ఏదైతే పంచబడిందో, పగిలిపోయివుందో, పగుళ్ళువున్నాయో సంకెళ్ళు ఎవైతే మనలను బంధించి వుంచాయో ఎవరైతే మనలను విభజించి వుంచారో వాటన్నిటినుంచి విముక్తులమై ఏకత్వభావం స్థాపించాలి. మనమందరం ఒక్కటే అనే ఏకత్వ నినాదం యియ్యబడిందో పాంచతత్వాలతో నిర్మించబడిన విగ్రహం అమెరికన్లైనా కావచ్చు, కెనేడియన్స్, రైష్యన్లు జపానీస్, చైనీస్ కొరియన్లు లేదా అరేబిక్ పోలికలు గల వారు irrespective (వీరేకాక) అందరు 5 తత్వాలు కలవారే. We all human beings are the composition of five common elements (మనమందరం మానవులం ఐదు తత్వాల సంరచన) Oneness (ఏకత్వం) ఒక భావం ఒక ఆలోచన, మనసుకిసంబంధించిన ఆలోచన ప్రకారం అనుకరించితే, ఆ భావాలతో వుంటూ ప్రయాణం కొసాగిస్తాడు. తను శాంతిగా వుంటాడు. ఇతరుల జీవితాలలో సంతోషం తెస్తాడు. నేడు మనం ప్రపంచ దృశ్యాన్ని చూస్తే మానవులు విభజింపబడివున్నారు. జాతి భాష పేరు మీద On the basis of caste, creed, colour, religions, nationality regionalism and variousethenic groups

have divided the world (జాతి, సంప్రదాయం, వర్ణం, మతము, రాష్ట్రీయత మహాపురుషులు, సంతుజనులు అందరు కలిసి వుండాలని Harmony (సామరస్యం) ప్రయాసచేసారు. Oneness (ఏకత్వం) నినాదం గత వర్షం బర్మింగంలో నిరంకారీ International samagam (nis) (యియ్యబడింది. దానికి ముందు బర్మింగంలోనే Symphony Hallay లో Harmony (సామంజస్య) తో వుండాలని కోరుతున్నారు. మనము కలిసివుండాలి ఎవరును తనకు తాను ఒక పక్కకి పోకూడదు. మహాత్మగాంధీ జీ చెప్పినట్టు No Culture, can exist in isolation, We can not Live in isolation members in the society or whether they live in this word. (ఏ సంస్కృతి గూడా ఏ కాకిగా వుండలేదు. మనము, ఏకాకిగా ఉనికిని పెంచలేము. ప్రతి మనిషి పరస్పరం ఆశ్రితులమైవున్నాము. పరివార సభ్యులమైనా లేదా లోకంలో ఎక్కడైనా వున్నాసరే). ఈ Dependence (నిర్భరత) కొందరు Somebody is unique (అద్భుతం) వల్ల కాదుఅని మహాపురుషులు చెపుతారు మీరు Depend (ఆధారం) You want support, you want the support system (మీరు సహాకారం కోరుకుంటారు, మీరు సహాయోగవ్యవస్థను కొరతారు) అవసరముని కాదు అవసరం కొరకు సంబంధాలు కలుపుకుంటే ఇదిగూడా స్వార్థమే మహాపురుషులు సంతుజనులు మనము Hormony (సామరస్యం)తో జీవించాలని చెపుతారు. మనము నేరు వేరు శరీరాలతో వున్నాము. గుండె కూడా హృదయాలలో కొట్టుకుంటుంది. అలా స్పందించే హృదయాలలో ఒకరిపట్లయింకొకరికి బాధ అనే భావం వుంటే, ఒకరి బాధని పంచుకొనే భావం వుంటే, ఒకరి కొకరుగా ప్రేమపెంచుకొనే బావం వుంటే మనంలోకాన్ని సుందరంగా తీర్చిదిద్దినవారము అవుతాము.

ఇప్పుడే కొన్ని రోజులక్రితం 16 నవంబర్‌న సంయుక్త రాష్ట్రం ద్వారా ప్రకటించబడిన International Day for Tolerance (అంతర్‌రాష్ట్రీయ సహనశీలత దివసము) గూడా మిషన్ ద్వారా ఈ మైదానాలలో మోటర్‌బైక్ మరియు టూవీలర్ ద్వారా ర్యాలీ రూపంగా తీయబడింది. అందరూ టీషర్ట్‌లు దరించి దానిపై Tolerance (సహనశీలత) రాయబడింది. Tolerance for peaceful coexistence (సహనశీలత, శాంతి పూర్ణ సహ అస్థిత్వము కొరకు) ఈ నినాదంతో ఢిల్లీ వీధులవెంట వెళ్ళారు. ఈ Hormony (సామరస్యం) విషయం కలిసివుండాలని చర్చజరుగుతుంది.

ఒక చిన్న దోమ డెంగువ్యాధితో మనల్ని నిర్వీర్యంచేస్తుందో ఎందరి ప్రాణాలను తీస్తుందో, ఈ విధంగా మన మనసులలో విషతుల్య క్రిములున్నాయి. ద్వేషం, పెంచేవి. వైరం పెంచేవి. కొంచెం ఆలోచించండి మనకు ఎంత నష్టం కలిగిస్తాయో. ఈ విషయాన్ని యోచించాలి.

ఒక వేళ Tolerance లేనట్లైతే If we are intolerant towards others mode of dress or language they speak or the culture they belong to or the country they belong to. If these are our considerations and we behave with them with

that narrow mindness (మనం ఇతరుల ఎడల అసహనంగా వుంటే, వారి వస్త్రధారణ, వారి భాష, వారి నాగరికత, దేశాలపట్ల అసహ్యం పెంచుకుంటే క్రితం చెప్పినట్లు There are somany kinds of flowers in flowers that you get out. I am not going to tolerate you of different colour and shape, they become a beuty of that flower and whole garden and our world is also a garden (ఒక పూలతోటలో అనేక రకాలైన పూలువుంటాయి. ఒక విశేషమైన పూలు మిగతా పూలుని మీరు బయటకు వెళ్ళండి అనవు.నేను మిమ్ములను సహించలేను అనవు. అవి భిన్నమైన రంగుల్లో ఆకారాలలో, సుగంధాలతోబాటు, సౌందర్యంతో తోటను అలరిస్తాయి.) సుందరంగా కనపడాలంటే ఏకత్వం One ness యొక్క Tolerance సహనత్వం వుండాలి. దాని ప్రతిబింబం Refletion వేరే దానిలో చూడాలి. ప్రభుని జ్యోతి ఆత్మరూపంలో ప్రతి ఘటములో వుంటుంది. ఆ దృష్టితో మనం చూడాలి. ఎవరు పరాయి వారు కారు. ఆ దృష్టే beyont our physical forms, beyond our dresses beyond our languages that part of vision which just sees this universal spirit this universal God almighty the oversoul (మన శారీరిక సంరచనకు అతీతం, మన వేశ భూషణాల కతీతం, మన భాషల కతీతం, సార్వభౌమిక చైతన్య దృష్టి మనకు కావాలి. ఈ సార్వభౌమిక పరమ శక్తి, సర్వశక్తిమంతుడైన పరమాత్మను చూడటానికి) ఆ దృష్టితో చూస్తే Then there is divinity అప్పుదివ్యత్వం వుంటుంది ఒక వేళ మనం Physical form (శారీరిక ఆకృతి) వరకే పరిమితమౌతాము. అక్కడే ఆగిపోతాము. మన దృష్టి ఆ Soul (ఆత్మ) వరకు పోలేము అది పరమాత్ముని అంశము అది ఒక Part of life (జీవితపు అంగము) అని మనము చెపుతాము That part of didvinity which develops in everybody (దివ్యత్వము యొక్క ఒక అంశము అందరిలో నెలకొని యున్నది) మన దృష్టి అక్కడికి చేరక పోతే



బాధలేబాధలు. దూరాలు పెరుగుతాయి. Diversity (భిన్నత్వము) ఒక అభిశాపమౌతుంది. అది తగాదాలకు కారణమౌతుంది. నేడు ఇదే జరుగుతుంది Diversity (భిన్నత్వం మనలను ముంచుతుంది. ఇదే దూరం చేస్తుంది. మనం ఒకర్నొకరం వధిస్తున్నాం. చంపుకుంటున్నాము. ఇతరుల ప్రాణాలను పురుగులు సాలెపురుగుల వలె నలిపివేస్తున్నాము. చిన్న పిల్లలనిగూడా చూడకుండా New born bobies, we are just ready to burn them a live and make them aim of our bullets (పుట్టిన శిశు వని కూడా చూడకుండ సజీవ దహనం చేస్తున్నాము వారిపై తుపాకి గుళ్ళు కురిపిస్తున్నాము) ఇటువంటి కృరత్వం, నరరూపరాక్షసులవలెవున్న వారిని చూస్తున్నాము.

నేడు యీ సంత్ సమాగంలో మీరు వచ్చివున్నారు. విభిన్నత్వం Divirsity ని అందంగా రూపొందించారు. మీరు యీ వేదిక నుంచి నేపాలీ భాషలో, కన్నడ, ఒడిషా, సింధీబాష,పంజాబీ, హిందీ, ఆంగ్లలో అనేక బాషల్లో వారి భావాలు విన్నారు. మీరు విభిన్న ప్రాంతాలనుంచి వచ్చారు అందరూ చేతులు కలుపుతూ చరిస్తూ, కూర్చుంటూ ఎవరినీ ఏ జాతి వారని అడగటం లేదు. తెలిసినా గూడా యీ భావాన్ని పెంచుతున్నారు. **ఒకజ్యోతితో జగ మంతా ఉత్పత్తి. ఎవరు అధికుడు ఎవరు అల్పుడులోకులారా భ్రమలనుంచితొలగండి దేవునిలో సృష్టి సృష్టిలో సృష్టికర్త సర్వం పరిపూర్ణం** ఈ విధంగా ఇటువంటి దృష్టి, అటువంటి భావన మీకు లభించింది. లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గురువులు, రుషులు ప్రవక్తలు మానవులు భూతలాన్ని స్వర్గతుల్యం చేసే, ప్రేమనే చల్లని పిల్లవాయువు వలె దృష్టి భావం గల మానవులు కావాలని కోరుతున్నారు. హజరత్ మోహమ్మద్ సాహెబ్ దీనికి విరుద్ధంగా కోరలేదు. శ్రీరామచంద్రుడు విరుద్ధంగా కోరాడా? గురునానక్ దేవజీ విరుద్ధంగా ప్రవర్తించాడా? ఏ గురువులు. ప్రవక్తలు,రుషులు విరుద్దంగా ప్రవర్తించలేదు. మానవులుగా జన్మించినందున మానవులతోమానవత్వంతో జీవించాలని కోరారు. వైరము ద్వేషము, ఈర్ష్యాభావాన్ని త్యజించి ప్రేమ, దయా, కరుణ భావాలతో కూడివుంటూ జీవించాలి. ఈ విధంగా ఒకరికొకరు తోడ్పడాలి. ఇదే వారిబోధన



వారిమార్గదర్శకం మనకు అజ్ఞానులు దొరికారు మనలను భ్రమితులను చేశారు. పోరాడించారు. మన మనసులో విషం చిమ్మారు. ఒకరికి వేరొకరు నచ్చలేదు. మనమనసులను కలుషితం చేశారు. గురువుల రుషుల ప్రవక్తల పావన సందేశానికి విరుద్ధంగా భావాలు మనసులో నింపారు. అలా ఆలోచించటం లేదు అటువంటి వారితోడు

**గులాబిగా వున్న మనిషి ముల్లులాగా అయ్యాడు**
**దీపం అయి, ఇంటిని కాలబెట్టాడు ఒక మనిషి**
**తప్పుకో లేను ముందుకు వెళ్ళలేను**
**అటువంటి దారిన వెళ్ళాడు ఒక మనిషి**

అజ్ఞానం లో వున్న వారు, స్వార్థపరులు మనకు లభించుతారు. మతం పేరుతో తగదాలు పెడతారు. మన మధ్య దూరాలు కల్గిస్తున్నారు. తమ స్వార్థపూర్తికై అనేక ప్రకారమైన భ్రమలు, భ్రాంతులు కల్గిస్తున్నారు. అటువంటివారు మనలను వదల కుండా వెంటాడుతున్నారు. గురువులు రుషులు ప్రవక్తలు ఏమి చెప్పింది ధ్యానమే వుంచటం లేదు Interpretation (వ్యాఖ్య) మనకు స్వార్థపరులు వినిపిస్తారు. దాన్నే మనం నమ్ముతాము. దాన్నే ఆధారం చేసుకుంటాము, దానికిమించి ఆలోచించము. గురువులు రుషులు ప్రవక్తల Message (సందేశం) universal (సార్వభౌమిక) మని మరచిపోతాము. అటులైవు ఆలోచించము. ఈ విధంగా మహాపురుషులు, సంతుజనులు ఎల్లప్పుడు అన్నియుగాలలో, అన్ని కాలాలలో మానవుల ధ్యానం ఇటు నీవు గూడా ఈ భావంలో వైదొలగ లేదు కదా నీ భావాలు సంకీర్ణం కాలేదు కదా. నీవు రామ అల్లాహ పేర్లతో ఇరుక్కోలేదు కదా. మానవులారా రామ్ మరియు రహీమ్‌లో బేధంలేదు.ప్రవక్తలలో తేడా లేదు. అందరు ఈ జ్యోతిలోనుంచే వచ్చారు. ఒకే ఉత్పత్తి. అందరిలో ఒకే ప్రకాశం వుంది. అందరిలోను వున్నతత్వాలు ఒక్కటే. ఉన్నత జాతి వారిలో ఒక తత్వము ఎక్కువగా లేదు. నిమ్నజాతి అని చీదరించుతావో అందులో ఒకతత్వము తక్కువ లేదు

**మట్టి ఒక్కటే అనేక పాత్రలు చేశాడు సృష్టి కర్త**
**మట్టి పాత్రలలో తేడాలేదు – లేదు తేడా కుమ్మరిలో**

మహా పురుషులు సంతుజనులు ఈ సందేశాన్ని యుగాల నుంచి యిస్తు వస్తున్నారు. మన మనసులోని విషబీజాలు అజ్ఞానం వల్ల వచ్చినవి తొలగించకోవాలి. మన మనసులను విషతుల్యం చేశారు. అజ్ఞానం వున్నంత వరకు అది తొలగదు, యదార్ధం తెలియనంతవరకు అలాగే వుండిపోతుంది.సూఫీసంతులు చెప్పినటుల :

విషయం అర్థ: అయితే ఝగడాలెందుకు
రామ రాహీం ఇద్దరు ఒకటేనని గురువనును

ఈ విషయం అర్థం చేసుకోవాలి. గ్రహించితే వెలుగేవుంటుంది. పరిష్కారమవుతుంది. తప్పుడు నడవడి సరవుతుంది.అప్పుడు దానవత్వం బదులు మానవత్వం వుంటుంది. ద్వేషం ప్రేమ కరుణగా పరిణతి చెందుతుంది. దీనివలన మనము మరియు ఇతరులు లాభం పొందుతాము. ఈ విషతుల్యం మనమనులో నింపారో, మన భావాలలో, వ్యవహారములో వుందో మనం కాపాడుకోవాలి. మనం దీని నుంచి బయట పడాలి.మీరు చూసి వుంటారు ఎన్నో వ్యాధులు ఢిల్లీలో డెంగూ జ్వరం మీరు విన్నారు ఎంతో మందని ఇది భాధపెట్టింది. ఇప్పుడు ఇది ఏ ఏనుగు అంత కాదు.ఒక Mos-

quito (దోమ) చిన్న దైనప్పటికి ప్రాణాం తకమైనది. ప్లేట్ లెట్‌లు ఎంతో పడిపోతాయి. ఒక చిన్న దోమ మనలను రోగ గ్రస్తులను చేస్తుంది. చాలా మంది ప్రాణాలు కోల్పోతారు ఆలోచించండి. ఒక చిన్న దోమ మన ప్రాణాలతో ఆడుకుంటుంది. మన శరీరాన్ని నిస్సత్తువ చేస్తుంది. దాని కారణం వలన ఇంకా Organs (అంగాలు)లను నిర్వీర్యం చేస్తుంది. మన మనసులో ఎన్నో విషక్రిములు, వైరము లాంటివి, ద్వేషము లాంటివి, అసహ్యము లాంటివి, నష్టపరుస్తున్నాయి. కొంచెం ఆలోచించి చూడండి. ఒక దోమ మన ప్రాణం తీసుకుంటే, యీ విషతుల్య భావాలు మనల్ని శాంతంగా వుండనియ్యవు. మనిషిలాగా జీవించనీయవు ఇవి హానికలిగించేవే. ఈ విషయాన్ని యోచించాలి. యుగాలనుంచి శతాబ్దాలనుంచి సారాన్ని గ్రహించాలి. నవ్వుకలిగించే మాట ఒకతను 20 సంవత్సరాల నుంచి అర్థం చేసుకున్నాను. రైల్వేగేటు మూసి వేస్తే రైలు బయలు దేరుతుందని అన్నాడు. దాసుడు గూడా యోచిస్తున్నాడు. గేటు మూతపడగానే, రైలు వెళుతుంది. 20 సంవత్సరాల మాట కాదు. రేయింబగళ్ళు ఆలోచించే విషయము. అహంకారముంటే ఆనందముండదు. సంకీర్ణత వుంటే ఆనందం వుండదు. ప్రేమ కరుణ భావం లేకుంటే మన రూపం వికృతంగా వుంటుంది. మనం శాంతిగా వుండలేము. మిగతావారిని వుంచము. మన వాక్కులో మృదుత్వం లేనిచో, కఠోరవచనాలు మనసుకి బాధ కలిగిస్తాయి. దూరాలు పెంచుతాయి. యుగాలనుంచి యీ సారమే వుంది. మహాపురుషుల సందేశం మరియుపిలుపు దీనిపై ఆధారపడివున్నది. నేడూ పునరుద్ఘాటింపబడుతుంది.

ఈ ప్రార్థన యాచనా భగవంతుని సమక్షమున చేయబడుతుంది. మానవులందరు వివేకము సుమతి కలిగివుందురుగాకా. జాగృతికలుగుగాకా. అందరు సమయాన్ని సదుపయోగం చేసుకొందురుగాకా జీవితపు ఈ ప్రయాణం చాలా సుదీర్ఘంకాదు. మనం కొన్ని Decades (దశాబ్దాలు) కూడా జీవించినను మహాపురుషులంటారం Eternity (అనంతకాలం) పోటీలో ఇది ఒక Spot (బిందు) కంటే తక్కువ ఇది ఒక Blinking (క్షణం) కంటే తక్కువ. ఒక వేళ Timelessness (కాలాతీతం) చూస్తుంటే మానవజీవితపు ఈ 60 వర్షాలు 70 వర్షాలు 90 వర్షాలు, 100 సంవత్సరాలు ఏమి విశిష్టత పొందుతాయి. ఈ క్షణభంగురమైన మన జీవితం నడవడి సుందరంగా గడపాలి. ఈ ప్రభుపరమాత్మ ఈశ్వరునితో సంబంధం పెంచుకోవాలి. ఇతన్ని హృదయంలో నిలుపుకోవాలి. గురువులు రుషులు ప్రవక్తల బోధతో వుండాలి. మానవ సోదరత్వం భావంతో వుండాలి. ఏకత్వం సూత్రంతో ముడిబడి నరకం వద్దు స్వర్గం రూపొందించాలి.

సమయం ఎక్కువగా గడచిపోవటం దాసుడు గమనిస్తున్నాడు. అధికంగా ప్రసంగించకుండ ఈ సంత్‌సమాగం మొదటిరోజు దాసుడి భావనను శబ్దాలకు విరామం ఇస్తున్నాడు. ఇంకా రెండు రోజులు వున్నాయి. సుందరమైన వారి భావాలను ప్రకటిస్తారు. మీరు వింటారు. ఆనందిస్తారు. ఈ సమయాన్ని యీ విధంగా ప్రేమతోని గడుపుదురుగాకా మర్యాద Discipline (క్రమశిక్షణ)తో గడుపుదురుగాకా.

**సాధు సజ్జనులారా - ధన్‌నిరంకార్**

**సమర్పణ - రాజ్‌పాల్‌నాసా**

**తెలుగు అనువాదం - గోపాలకృష్ణ**

# ఆధ్యాత్మిక మేలుకొలుపు 66వ సంత్ సమాగం

– కె. సుశీల, భీమవరం

ఈ సంత్ సమాగంలో విశ్వంలో ఏకత్వం భావన చూపటానికి సాకారస్వరూపమే నిరాకారం.

దివ్యమైన ఈ సంత్ సమాగం మహిమ అపారమైనది. సత్య సామ్రాట్‌పై విశ్వాసం పెరగటానికి ప్రేరణ ఈ సంత్ సమాగం

ఈ సంత్ సమాగం అనే, కల్ప వృక్షం యొక్క విశేషం మానవుని ఆలోచనలు పరివర్తన చెందటమే.

**సమాగస్టేజిపై వ్రాసినది.**

**दिव्य गुणों को जो अपनायें जीवन बगिया को महकाये**

సమాగం యొక్క ఉద్దేశం Human values మానవతా విలువలు కాపాడడం. మానవుడై జన్మించాక మానవ విలువలు కాపాడుకోవాలి. ఇతరులతో ప్రేమతో మెలగాలి. శాంతి సద్భావనలతో విశ్వ బంధుత్వాన్ని ప్రతీకగా ఈ సమాగం ఏర్పాటు చేయడమైనది.

**సంగ్రహాలయం**

సద్గురువు ఏ ప్రదేశాలలో జ్ఞాన యాత్ర చేసారో అన్నీ చిత్రాల ద్వారా దర్శించవచ్చు. మానవ ఐక్యతాదినం సేవ, స్మరణ, సత్సంగం ఏవిదంగా చేయాలో దర్శించి ఆధ్యాత్మిక శక్తి పెరిగేలా చేసారు ముస్సోరి, విశ్వకల్యాణ యాత్ర దేశ విదేశాలు, లండన్ మొదలగునవి అన్నీ దర్శించే బాగ్యం కల్గింది మిషన్ యొక్క సిద్ధాంతాలు తెలిపారు.

ఇది ఒకమట్టి వృక్షం లాంటిది దీని ఊడలుఎలాప్రాకుతాయో అలాగే మహాత్ములందరు సద్గురు చరణాలలో ఉంటూసేవలు చేస్తూ వ్రేళ్ళు భూమిలోనికి చొచ్చుకుని చెట్టుకు ఊతలాంది ఈ బ్రహ్మజ్ఞానం జీవితానికి ఊపిరిలాంటిదన్నారు భవసాగరాన్ని దాటకల్గించేవాడు సద్గురువు. ఈ సంగ్రహాలయం అంధకారం నుండి ప్రకాశంవైపు సంగీత ధ్వని ద్వారా మనస్సునిమైమరపించేది సత్యంవైపు నడిపించేది సంగ్రహాలయం జీవనశైలి ప్రభువరమాత్మవైపు వయునించటమే ఈ సంగ్రహాలయంయొక్క ఉద్దేశం యిది అద్భుతమైన సంగ్రహాలయం

వైరస్థానంలో – ప్రేమ
అజ్ఞానస్థానంలో – జ్ఞానం
ద్వేషస్థానంలో – సహజీవనం
సంకీర్ణతస్థానంలో – విశాలత్వం

మనలక్ష్య సాధనకు ఉపయోగ పడే ప్రేమకరుణ ఈ సమాగంలో లభిస్తుంది. మానవుని హృదయంలో సత్య దీపం ప్రకాశిస్తుంది అజ్ఞాన అంధకారం దూరమవుతంది. సంత్ సమాగంలో విరాట్ స్వరూప దర్శంన అవుతుంది. 22వ తారీఖు ప్రార్థనాదినస్‌గా బాబాజీ పీఠంపై కూర్చుని అందర్నీ ఆశీర్వదించారు. నిరాకారప్రభువుని అత్యంత

సుందరంగా సుఖశాంతులు ప్రేమతో అందరూపంచుకోవాలని సేవాదళంకి శక్తి యిమ్మని ప్రభు పరమాత్మని ప్రార్థిదాం అని అన్నారు.

23వ తారీఖు సద్గురు హరదేవసింగ్ జీ మహారాజ్‌కి స్వాగతం దేశ విదేశాలవారు కన్నుల పండుగగా వాయిద్యాలతో సద్గురు స్వాగతం జరిగినది. మొదటిరోజు సమాగం జరిగినది రెండోరోజు సేవాదళర్యాలి వారి యొక్క విన్యాసాలతో సద్గురువుని ప్రసన్నం చేసుకుంటూ సద్గురువు శిష్యుల్ని ఆనంద పరచిన అపురూప దృశ్యం సాయంకాలం సమాగం

మూడవరోజు సేవాదళ టెంట్ల దగ్గర శోభయాత్ర సమాగం జరిగినది.

నాల్గవరోజు భక్తులటెంట్ల దగ్గర ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గం॥వరకు శోభాయాత్ర జరిగింది.

ఎన్నో రకాలు నృత్యాలు, బాంగ్డాద్యాన్సులతో చాలా ఆనందంగా జరిగినది. శోభాయాత్ర యిది తల్చుకుంటే మనస్సు పులకితమౌతుంది. శిష్యులు సద్గురువుని కల్సిన అత్యద్భుతదృశ్యం అందరికీ అనుభూతికల్గి ఆనందం కల్గింది. దివ్యమైన సద్గురు చల్లని చూపుతో తీయతీయని చిరునవ్వుతో అందరిని పలకరిస్తూ హృదయాలు ఉప్పొంగేలాచేసారు.

సద్గురుహస్తంపైకెత్తగానే కొన్ని లక్షల చేతులు పైకి ఒకే సారి ధన్ నిరంకార్ చేసారు. భక్తుల నమస్కారాలు అందుకుని అందరికీ ఆశీర్వాదాలు యిచ్చారు.

ఇది భారతీయ భక్తులకేకాదు విదేశభక్తులు కూడా ఈ సమాగంలో పాల్గొన్నారు. అందరి దృష్టి సద్గురుపైనే ఉన్నది. అందరి మనస్సు నెమలివలె నాట్యం చేసింది ప్రభుభక్తితో భక్తులందరూ నృత్యం రీతులు అక్కడ ప్రదర్శింపబడినవి. ఎంత చూసినా తనివి తీరని ఆతురత ఆనందం అందరికళ్ళలో ప్రతి ఫలించింది. సద్గురువు యొక్క దివ్య దృష్టి కై వేచి చూసే వారు పొందే అనుభూతి మాటల్లో వ్రాయలేనిది. ఈ దర్శన కార్యక్రమాలు భక్తులకు ఆత్మీత సంతోషాన్ని కల్గించిదన్నటానికి నిదర్శనం అందరికన్నుల నుండి కారే ఆనందభాష్పాలు భక్తికి పరాకష్ట. విశ్రాంతి అనేది లేకుండా సద్గురు శిష్యులైన మనందర్నీ ఇటువంటి ఆనంద కల్గించటానికి సద్గురువు అహర్నిశలూ శ్రమిస్తూ ఉంటారు.

లక్షల సంఖ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణ అయోధ్యకు తిరిగివచ్చిన రాముని స్వాగతంలా ఉన్నాయి ఆ దీపాలు. ఒక అంతర్గత చైతన్యాన్ని ఈ మిషను తీసుకువస్తుంది. సమాగం యొక్క ప్రవాహం అందరూ కల్సిమెలసి సేవచేస్తున్నారు. సద్గురువు యొక్క శుభ ప్రదమైన చేతికలువల నుండి సేవ యొక్క పునాది ఏర్పడింది. ఈ భూమిపైచేసిన సేవ మన పుణ్యాల జోలెనిండుతుంది. సేవసుఖాలకు ఆధారం ప్రతీవిభాగ ఆఫీసు అందముగా అలంకరింపబడి నిష్కామ సేవలతో ఎవర్ని పలకరించిన వారిమాటల్లో అమృత ధారప్రవహించింది. సమాగంలో డిస్పెన్సరి సేవ కూడా చాలా ప్రేమగా చేసారు. సమాగంలో హెల్తెఎగ్జిబిషన్, బాలల

ఎగ్జిబిషన్, ఎగ్జిబిషన్ చిన్న చిన్న కోటేషనులతో ఉత్తేజమయినది మనస్సు

ఎగ్జిబిషన్‌లో

–నిరంకారీమిషన్ అన్ని ధర్మాలసారం

–భిన్నత్వంలో ఏకత్వం నిరంకారీ మిషన్ గొప్పతనం

– నిరంకారీ మిషన్ ధ్యేయం ఒకే ప్రభువుని తెల్సుకో

– నిరంకారీ మిషన్ మంచి మనిషిగా నిలబెడుతుంది.

– నిరంకారీ మిషన్ మానవునికి పరిపూర్ణత్వం నిస్తుంది.

సేవ, స్మరణ, సత్‌సాంగత్యం నిరంకారీ మిషన్ యొక్క ప్రభోధాలు. నిరంకారీ మిషన్ ఉద్దేశం లోక కల్యాణం, పరస్పర శాంతి, ప్రేమ ఐకమత్యం, సమానత్వం, క్రమశిక్షణ యొక్క రూపమే నిరంకారీ మిషన్. నిరంకారీమిషను ప్రేమ గౌరవం ఆనందం పంచుకునేది పెంచుకునేది ప్రేమ అనే గొడుగులో గురు భక్తున్ని దగ్గరగా తీసుకుని ఒకటిగా ఉన్నారు. దీని భావం మంచు, చలి ఏమి కాదు సద్గురు చత్ర ఛాయలో ఉన్నామన్న భావన పెంచుకున్నారు.

హెల్త్ ఎగ్జిబిషన్‌లో వ్రాసినది:

నవ్వటం ప్రతీరోగానికి ఔషదం

నవ్వటం వలన అన్ని అవయాలలో రక్తం ప్రసరిస్తుంది.

నవ్వటం వలన మనస్సు వికసిస్తుంది.

నవ్వు నవ్వించు అందర్నీ భాగానవ్వించాలి

నవ్వటం వలన ఈ ప్రపంచం అంతా నవ్వుతూ ఉన్నట్లు భావనవస్తుంది.

Smile = నవ్వటం

S = Set's you free నీకు మనశ్శాంతినిస్తుంది.

M = Makes you special = నిన్ను అందరిలో స్పెషల్‌గా చూపిస్తుంది.

i = increases you facevalue నీ ముఖారవింద అందం పెంచుతండుది

L = Liftsup your spirts నీ ఆత్మ విశ్వాసాన్ని వెలికితీస్తుంది.

E = Erases all your tensions నీ టెన్షన్స్ అన్నింటిని తొలగిస్తుంది.

**బాలల ఎగ్జిబిషన్‌లో వ్రాసినవి మానవత విలువలు**
(Human values)

H - Human (మనిషి)
U - Understanding (అర్థం చేసుకోవడం)
M - Modesty (అణకువ)
A - Acceptance (స్వీకరించడం)
N - Noble (ఆదర్శమైన)
V - Vulnerability (అపహాని)
A - Apreciation (గణ్యత) ప్రశంస
L - Love (ప్రేమ)
N - Unity (ఐకమత్యం)
E - Empathy (కోమలం)
S - Simplicity (సరళత)

26వ తారీఖు సాయంత్రం గురు వందనం కార్యక్రమం

మిషను యొక్క సిద్ధాంతాలు, గురుమర్యాదప్రేమ, బ్రహ్మజ్ఞానం ఆనందం గురించి చిన్నారుల కవితలు, పాటలు డాన్సులు, మధ్యవయస్సువారి యొక్క శక్తి ప్రేమ సద్గురువుని ఆనందపరచింది. ఇదే గురుపూజ మహోత్సవం గురువుని ప్రసన్నంచేసుకోవటం గురువు ప్రసన్నుడైతే మనల్ని సంతోష పరచి జోలెనింపుతారు ఈ సమాగంలో ఎగ్జిబిషన్ పక్కన వికలాంగులకు సేవ 350 మంది వికలాంగుల్ని ఎగ్జిబిషన్ ప్రక్కన ఏర్పాటుచేసి పూజ్యబజాజ్‌గారి ఆధ్వర్యంలో ఈ సేవ జరిగినది. వారికళ్ళలో ఆనంద బాష్పాలతో యిలా అన్నారు. మేము పూర్వజన్మ ప్రారబ్దమున ఇలా అంగవైకల్యంతో పుట్టాంకాని అవగుణాలు సరిచేసుకుని ఆనందంగా జీవించటానికి సద్గురువు చల్లని చూపు వలన ఈ జన్మలో దివ్య గుణాలతో ఈ బ్రహ్మజ్ఞానం వలన దివ్యగుణాలనలంరించుకుని ప్రభుచరణాల్లో వెళ్తాం అన్నారు. ఈ సమాగం దర్శించటాన్కి పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసారు. సేవాదళం నిష్కామంగా సేవలతో ప్రేమను పంచారు సద్గురుని దివ్య ఆశీర్వాదంతో ఈ సమాగంలో ఆనందం పంచుకుంటున్నాం అని వారి కళ్ళలో ఆనంద బాష్పాలతో యిలా అన్నారు. శరీరలోపం ఉన్నా పర్వాలేదుకాని మనస్సుకి దివ్య గుణాలు అలంకరించుకోపోతే జీవితాన్కి లక్ష్యం లేదు అన్న భావన వెల్లడిచేసారు.

వయస్సులో పెద్దవారైనా అందరూ సేవలు ఉత్సాహంగా చేసి అందరూప్రేరణయిచ్చారు ఈ సమాగంలోకి వెళ్ళాక వేరే ఏ దృష్టి వుంచక యిది ప్రేమ ప్రపంచం. అద్భుత ప్రపంచం. ఆనంద ప్రపంచం సద్గురువుపై విశ్వాసం యింకా పెరుగుతుంది ఈ సమాగం సద్గురువు యొక్క కృప తోనే అందరిని కలిపి సమానత్వంగా ఎంత ధనవంతులైనా ఎంత పేదవారైనా కుల, మత, భాష, పేద ధనిక తారతమ్యం లేకుండా అందరూ కలిసి ప్రేమని ఎంచుకుని పెంచకోగలిగారు

ఈ 66వ సంత్ సమాగం మళ్ళీ సమాగంకి వెళ్ళేవరకు ఈ ఆనందం పంచుకోవలి. సద్గురు కృపతో ఈ ఆనందం అందరూ చివరి శ్వాస వరకు హృదయంలో పుష్పించుకొని వికసించుకోవాలని మనస్సునీ మయూరి వలె సంత్ సమాగం అనే మేఘాలలో తేలుతూ పరవశ మౌతుంది. ఇది సద్గురుని అపార కృపావర్షము వలన కల్గింది.

**సంత్ సమాగం దివ్యరూపం భక్తికి, ఆహ్వానించును**
**మిషను ప్రతి వ్యక్తిని. భక్తి అనగా దైవ ప్రాప్తి,**
**ఇంకను లోకులు గ్రహించరు భ్రమ భ్రాంతులు వదలి,**
**గురుని సేవించుట భక్తి అగు.**

**– అవతారవాణీ**

# జాగృతి పొందు

- ఎమ్. లలిత, వైజాగ్

ఒక ఇంట్లో భార్యభర్తలు నిద్రపోతున్నారు. అర్థరాత్రి వారింటికొక దొంగ కన్నం వేయ ప్రారంభించాడు. భార్యకు మెలకువ వచ్చి ఏమిటో చప్పుడవుతోంది దొంగయేమోనండి అంది. దొంగే నాకు తెలుసు సందేహం లేదు. దక్షిణం వైపు గోడకి కన్నం త్రవ్వుతున్నాడు అన్నాడు భర్త. కొంత సేపటికి పాత్రల చప్పుడు విని పాత్ర సామానులు దొంగిలిస్తూన్నాడేమో నండీ అంది భార్య. అవును పాత్ర సామానులు మూటకడుతున్నాడు నాకు తెలుసు అన్నాడు. మరికొంత సేపటికి ఆవస్తువులన్నీ తీసుకొని గోడదూకినట్లున్నాడండి అంది. నాకు తెలుసు ఈ పాటికి చాలా దూరం పోయి ఉంటాడు అన్నాడు భర్త. తెలుసు తెలుసు అంటారు ఏమి లాభం సర్వం దోచుకుపోతుంటే అలా ఊరుకుంటారేమిటండీ అంటూవాపోయింది ఆమె తన భర్త అసమర్థతను చూసి. ఈ కథలో అంతరార్థమేమింటంటే కాలమనే దొంగ మన శరీరదారుడ్యాన్ని బుద్ధి బలాన్ని ఆయుర్ధాయాన్ని తీసుకుపోతుంటే అన్నీ తెలిసి మనము జీవితంలో సాధించిందేమిటి? ఇంకా తెలుసుకోవడంలోనే కాలహరణం చేసున్నాం. తెలిసిన దాన్ని సద్వినియోగం చేసుకొని జీవితాన్ని సార్థకం చేసుకుందాం. బుద్ధి మంతుడైనవాడు తనకు తెలిసిన ఆత్మజ్ఞానాన్ని పొంది సత్‌సంగం సేవా స్మరణ కర్మాచరణలో నిరూపించుకొని సమాజంలో జీవనముక్తుడవుతాడు, నిజమైన మానవుడు ఆదర్శవంతుడవుతాడు



**23 ఫిబ్రవరి**

పరం పూజ్య యుగ ద్రష్ట సద్గురువు

**బాబాహరదేవ సింగ్ జీ మహారాజు** గారి

జన్మదినము మరియు

గురుపూజాదివస శుభాకాంక్షలు.

# సహన శీలత

– కె. శాంత, హైదరాబాద్

సహన శీలత అంటే సహించేశక్తి. ఒక శబ్దములో చెప్పాలంటే ఓపిక ఇంకో శబ్దం భరించడం సాగాలి అని అనుకుంటా. అనుకోవడం తప్పుకాదు కాని దానిని అనుశాసనంలో తీసుకు రావడం చాలా కష్టం. ప్రతి మనిషికి కోన్ని కోరికలు. జీవిత ఆశయాలు ఉంటాయి వాటిని పూర్తి చేయడానికి ఎన్నో ఆటంకాలు వడిదుడుకులు వస్తు ఉంటాయి. వాటిని ఎంతో వినయంగా ఎదుర్కోంటు నడువడంయే సహనశీలత అంటారు.

మనిషి అందాన్ని పెంచడం కోసం ఎంతగానో అలంకరించుకుంటాడు. అలాగే జీవితం కూడా అందంగా సాగాలి అంటే సహన శీలతను ధరించాలి.

ఒక రోజు గడవడానికి ఒక పగలు, ఒకరాత్రి అవసరం. పగలు అంటే ప్రకాశం, రాత్రి అంటే అంధకారం. ప్రకాశంలో రావాలి అంటే అంధకారం తోలగాలి. సుఖదుఃఖాలు కూడా ఇలాంటివి. సుఖం కావాలి అంటే దుఃఖాన్ని భరించాలి. ప్రతి ఒక్కరు సుఖాన్ని ఏంతో ఆనందంగా స్వీకరిస్తారు. కాని కష్టాన్ని స్వీకరించే శక్తి ఉండదు. కష్టాన్ని కూడా ఆనందంగా స్వీకరించాలి. అంటే ఒర్పు, సహన శీలత వినయము, విధేయత చాలా అవసరము. ఈ నాల్గు సద్గుణాలు లేని వాడు గమ్యాన్ని చేరుకోలేడు. ఇంతకు మన గమ్యము ఏది గమ్యాన్ని తెలుసుకోవాలి అంటే. ముందు తనను తాను తెలుసుకోవాలి.

అందుకే సుమతిశతకంలో ఇలా వ్రాసారు. తన కోపమే తన శత్రువు: తన శాంత మే తనకు రక్ష దయ చుట్టంబౌ

తన సంతోషసమే స్వర్గము తన దుఃఖమే నరకమంద్రు తథ్యము సుమతి

తనకు తాను తెలుసుకోవాలి అంటే తనలో ఉన్న అహంకారాన్ని రూపుమాపాలి. ముందు చెప్పిన ఈ నాల్గు గుణములు ఉన్న చోట అహంకారం ఉండదు. ఏక్కడైతే అహంకారం ఉంటుందో అక్కడ ఈ నాల్గు ఉండవు.

భౌతికంగా మనిషి ఎంతోగోప్పగా పైకి ఎదగాలి అని అనుకుంటాడు. అలా అనుకోవడం సహజం అది తప్పుకాదు. అలాంటప్పుడు జీవితంలో ఎన్నో సమస్యలు వస్తు ఉంటాయి. కాని వాటినిఎలా ఎదుర్కోవాలి అనే ఆలోచన మనిషికి రావాలి.

దైనందిక నిజజీవితంలో ప్రతిది మనకు కావాలి అంటే, భౌతిక సుఖములు ఎంత అవసరమో అలా ఆత్మికమైన సుఖము. అంటే అవసరం ఆత్మిక సుఖము అంటే ఏమిటి? ప్రాపంచిక సుఖము ప్రతిది భౌతిక మైనది. అంటే? అశాశ్వితమైనది. శాశ్వితంగా పోందే సుఃఖము అనంతం ఆత్మిక మైన ఈ ఆత్మిక సుఃఖము కేవలము ఇది ఆధ్యాత్మికంలో దోరుకుతుంది. ఈ సుఃఖము ఆనందమైన జీవితం. గమ్యాన్ని చేరుకోవాలి అంటే ఒక సద్గురువు కావాలి.

గురువు లేని జీవితం పరిమళము లేని పుష్పము తీపి లేని పాయసం లాంటివి. ఆధ్యాత్మిక శక్తితో మనిషి మనసా వాచ, కర్మణా, శుద్ధిగా మారుతాడు అప్పుడు జీవిత శైలి మారిపోతుంది. గురువు గమ్యాన్ని తెలుపుతాడు. జ్ఞానాన్ని ప్రసాదించి మనలో ఉన్న అవగుణాలు రూపుమాపి, ఒక నిర్మలమైన పవిత్రమైన జీవితం ప్రసాదిస్తాడు గురువును ఆశ్రయించిన వారు అహంకారాన్ని హతమార్చి మానవునిగా మారగలుగుతాడు.

అదే మానవుడు గురువు చూపిన మార్గంలో నడుస్తు గురుచరణము అనుసరిస్తూ నిరాడంబరమైన భక్తిమార్గములో నడుస్తు సునాయసంగా గమ్యాన్ని చేరుకుంటాడు. అప్పుడు మానవుడు మాధవుడుగా మారగలడు ఇది అనంతమైన భక్తి సాగరం. ఈ సాగరం చేరుకోవాలి. అంటే ముందు తనకు తాను ప్రవహించే నది లా మారాలి ఎందుకంటే అది తను ప్రవహించే మార్గములో ఎన్నో లోయలు, కొండలు, రాళ్ళు. చెట్లు అడ్డు, వచ్చినను ఎంతో ఓర్పు, సహనశీలతతో తన పయనం సాగరం వైపు సాగుతుంది.

ఇదే భక్తి మార్గము మరియు ముక్తిమార్గము గురువుచూపిన మార్గమే సత్యమైనది, పూర్ణభక్తితో కూడినది.

## సూక్తులు

– మారం వేణుగోపాల్, కరీంనగర్

1. వస్తు వైభవాలతో, వేరు ప్రతిష్టలతో మానసిక ప్రశాంతత దొరకదు. అంతరంగం ఆధ్యాత్మికంగా వున్నప్పుడే అది సాధ్యం.
2. సత్యమునే పలకడం ద్వారా లభించే కీర్తి శాశ్వతం
3. భూమిమీద వర్షం పడుతున్నప్పుడు, భూమి మంచిదా కాదా...? అని వాన చూడదు అంతట పడుతుంది. మనలో తపన ఉండాలేకాని సద్గురువు కృపా కూడా అంతే.
4. కత్తితోను, కలంతోను, వాదనతోను సాధించలేని దానిని మౌనంలో సాధించవచ్చు.
5. క్షమించడం ఉత్తమం, మరిచిపోవడం ఉత్తమోత్తమం.
6. తండ్రి ఇంటికి, సుహృజ్జనులు (మేలుకోరువారు), గురువు వద్దకు పిలవకుండానే వెళ్ళవచ్చు.
7. గురువుకు పూర్తిగా విధేయుడైవుంటే శిష్యుడుతప్పక విజయం సాధిస్తాడు.
8. చిన్న కొవ్వొత్తి తన కాంతి కిరణాలతో ఎలా వెలుగు నివ్వగలదో, ఈ ప్రపంచంలో ఒక్కొక్క మంచిపనికూడా ఆ విధంగానే ప్రకాశించగలదు.
9. చీకటిని నిందించుట మాత్రమే మన పనికాదు. చీకటిని రూపుమాపే జ్యోతిని

వెలిగించుకోవడం కూడా మన పనే.

10. జ్ఞానం అనేది సత్యంలో మాత్రమే వుంది.

11. జ్ఞానం లేనివాడే దుఃఖిస్తాడు. జ్ఞానానికి కష్టసుఖాలు రెండు సమానమే

12. జ్ఞాని అయినవాడు పరోపకారం కోసం, తన సంపదనైనా, ప్రాణాన్నయినా త్యాగం చేయడానికి వెనుకాడదు. ఎందుచేతనంటే, అవి ఎప్పటికైనా నశించేవే అన్న సత్యం అతనికి తెలుసు

13. తప్పు చేశారని ప్రతిఒక్కరిని ద్వేషించుకుంటూ పోతే ప్రేమించడానికి ఎవరూ మిగలరు.

14. దయగల హృదయమే దేవాలయం

15. దాంతునకైన, వేదాంతునకైన, శాంతములేక సౌఖ్యము లేదు.

16. నమస్కారమన్నది మనస్సులో పరమాత్మునికి చేసేదేగానీ దేహానికి కాదు.

17. విమర్శలకు భయపడవద్దు, గాలిపటం పైకి లేచేది ఎదురుగాలిలోనే.

# భక్తి పర్వము యొక్క విశిష్ఠత

**– అనువాదం రజియా నిరంకారీ**

మహా కర్మయోగులు, పరోపకారులు పరమ సాధువులు అయిన సంతోఖ్ సింగ్ జీ లతీ ఫాల్ (గ్రామం, చెక్‌వాల్ తాలూకా, జెహలం జిల్లా (నేటి పాకిస్థాన్‌లో)లో శ్రీ మెహర్‌సింగ్ జీ గారిఇంట్లో శ్రీ మాతామహతాబ్ దేవీ గర్భమునుంచి డిసెంబర్ 31 తేదీ జన్మించారు. తల్లి దండ్రులిరువురు సిక్కు పరివారానికి చెందిన వారు. అకాలీ ఉద్యమం ప్రారంభంలోనే దానిలో చేరారు, మరియు చాలా కాలం వరకు ఉద్యమానికి తమ సేవలు అందించారు. ఆరోజుల్లోనే నిరంకారీ బాబాజీ గారి గురించి సంతోష్ సింగ్‌జీకి తెలిసింది అన్ని కర్మకాండలు జరుపుతూ మరియు అన్ని సేవలు చేస్తూ మనశ్శాంతి కరువై, వారు సద్గురు బాబా బూటాసింగ్ జీ గారిని ఆశ్రయించారు. కొంతకాలం సాంగత్యం చేసిన తర్వాత వారికి దైవాను భూతి కలిగింది. మరియు వారికి బాబాజీ నిరాకారుణ్ణి దర్శింపజేసారు. హృదయంలో మొదటినుండి శ్రద్ధ ఉండటంతో, జ్ఞానం పొందగానే సద్గురువులకు సమర్పితులయ్యారు. సింధులో పలువురికి ఈ బ్రహ్మజ్ఞానం వీరి ద్వారానే లభించింది. సింధులో ఎక్కువగా వారు ప్రచారం చేయటంతో, జనులు వారినే గురువుగా భావించటం మొదలు పెట్టారు. కాని వారు అది సహించలేక, సద్గురుబాబా బూటాసింగ్ జీ, మరియు బాబా అవతార్ సింగ్ ల సంరక్షణలో సిందానగరంలోనే అనేక ప్రాంతాలలో తిరిగి, లోకుల మనసులో వారే గురువు అన్న భ్రమను పోగొట్టారు.

1947 సం॥లో భారత పాకిస్థాన్ విభజన సమయంలో కూడా ఈ సత్యం అనే కాగడా వెలుతురును తగ్గనివ్వలేదు. భారత దేశం వచ్చాక

తమ సర్వస్వాన్ని మానవాళి శ్రేయస్సుకై అర్పిస్తూ పలుప్రాంతాలలో వ్యాపింపజేసారు.ఏ విధంగా అయితే మహాత్ముడు బుల్లేషాగారు తమ సద్గురువును ప్రసన్నం చేసుకోవటాని అన్ని వేళలా సన్నద్ధంగా ఉండే వారో అదే విధంగా వారు తమ సద్గురువును ప్రసన్నం చేసుకోవటానికి ఏమీ తక్కువ చేయలేదు.

భారత పాకిస్థాన్‌ల విభజనానంతరం యుగ పురుష్ బాబా అవతార్ సింగ్‌జీ , మరియు మరి కొందరు భక్తులతో కలిసి, ఢిల్లీలోని పహాడ్‌గంజ్‌లో నివసించటం మొదలు పెట్టాక, అక్కడ నుండే సత్య ప్రచారం ఆరంభం అయ్యింది. కాలం గడిచేకొద్దీ ప్రచారం వేగం తీవ్రతరం అయ్యింది దూర ప్రాంతాల్లో జరిగే సత్సంగ కార్యక్రమాలల్లో పాల్గొనటానికి వాహనం కావాలి అని అందరికీ అన్పించ సాగింది. ఈ కొరతను చూసి భక్తులు వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలని భావించారు. కాని అనేకమైన ఆర్థిక ఇబ్బందుల వల్ల వారు మనసుల్లో వ్యథచెందసాగారు. ఆ సమయంలో మహాత్మా సంతోఖ్ సింగ్‌జీ తమ ధర్మపత్ని యొక్క ఆభరణాలు అమ్మి ఆ సొమ్ము శుభారంభంగా బాబా అవతార్ సింగ్ జీ గారి చరణాల్లో సమర్పించారు. వీరి నుండి ప్రేరణ పొందిన మిగిలిన మహాత్ములు కూడా యధాశక్తి ధనరూపంలో సేవ చేసారు. ఆ తర్వాత నిరంకారీ మిషన్ యొక్క మొదటి వాహనం ఫోర్డ్ కారు కొనడం జరిగింది. ఆ వాహనంతో రవాణా సౌకర్యం ఏర్పడింది. వారు కింగ్స్‌వే కాంప్, ఢిల్లీలో నివసించ సాగారు అక్కడ కూడా ఎన్నియో ఆత్మలను తరింపజేసారు.

భక్తులు దిన దినము అభివృద్ధి చెందు తుండటంతో పహాడ్‌గంజ్‌లో స్థలం సరిపోవటం లేదు. అప్పుడు ఒక విశాలమైన స్థానం కావాలని అన్పించ సాగింది. అక్కడే విశాలమైన భవనం నిర్మించి, చుట్టుపక్కల మిగిలిన సాధువులు తను నివాసాలను ఏర్పాటు చేసుకునే విధంగా వుండాలనె ఆలోచన కలిగింది ఆర్థిక ఇబ్బందుల వల్ల ఈ ప్రణాళిక కూడా ఫలించ లేదు. ఆ సమయంలో కూడా సంతోఖ్ సింగ్ జీ ఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చి యధాశక్తి సేవ చేసారు. తదనం తరం అందరు భక్తుల సహకారంతో నిరంకారీ కాలనీ ఏర్పడింది.

నిరంకారీ కాలనీ ఏర్పడ్డాక, భవిష్యప్రణాళి కను దృష్టిలో ఉంచుకొని సమీపంలోనే మరి కొంత భూమిని కొని చుట్టుపక్కల అంతా అడవిలాగ ఉంది, అందులో ఒక చిన్నసరోవరం మరియు ఐదు ఆరు గదులను నిర్మించారు. ఈ స్థలంలో పశువుల కొట్టం కూడా కట్టారు, మరియు ముగ్గురు, నలుగురు సేవాదారులు నివసించసాగారు, ఆ పశువుల సేవ కోసం, పగలంతామహాత్ములతో సందడిగా ఉండే ఆస్థలం రాత్రి అయ్యేసరికి నిశ్శబ్దంగా తయారయ్యేది ఈ కారణంగా మరియు ఇతర సౌలభ్యాలు లేనికారణంగా చాలా కాలం ఇక్కడ మహాపురుషులు నివసించటానికి సుముఖత చూపించలేదు. ఆ సమయంలోకూడా మహాత్మా సంతోఖ్ సింగ్ జీముందుకు వచ్చి, తమ కింగ్స్‌వే క్యాంప్ గృహాన్ని వదిలి తమ పరివారంతో కలిసి ఇక్కడకు వచ్చి ఉండసాగారు.

భక్తుని నిష్కామ సేవను వారి తపము త్యాగభావనలను గుర్తించి బాబా అవతార్ సింగ్ జీ, ఈ స్థానంలో ప్రతి సం॥రం మాఘ మాసంలో సంతు సమాగం ఏర్పాటు చేయమని ఆదేశించారు. తదుపరి కాలంలో, దానినే భక్తి పర్వసమాగంగా పేర్కొన్నారు. ప్రథమ మాఘి సంతుసమాగం సమయంలోనే బాబా అవతార్ సింగ్ జీ ఈ స్థానం యొక్క పేరు సంతోఖ్ సరోవర్ గా ప్రకటించారు నేటికి సంతోఖ్ సరోవర్ వారి గురుభక్తికి సాకారంగా చాటు కొంటోంది

1948వ సం॥లో సంత్ నిరంకారీ మండలి స్థాపన జరిగాక, బాబా అవతార్ సింగ్‌జీ వారిని, ప్రబందక కమిటీ సదస్యునిగా ఎన్నుకొన్నారు. వారికి ముద్రణ మరియు ప్రచార విభాగ కార్యక్రమాన్ని అప్పగించారు. సద్గురు దేవుల పూర్ణ ఆశీర్వాదం లభించిన తరువాత కూడా వారి లో రవ్వంత కూడా అహంకారం పొడసూప లేదు వారి తపన జీవితంలో, గురు భక్తి యొక్క శిఖరాలను అందుకొన్నారు. వారు నిరాకారుని సాకార రూపుడైన వర్త మానసద్గురువులను సర్వోత్తమంగా భావించేవారు. వర్తమాన గురువుల మహత్యం వారికి అన్నిటికంటే మిక్కిలి ప్రీతి గురు వాక్యపాలనను యధాతదంగా పాటించటం వారి ధ్యేయం. గురువు యొక్క సంకేతాన్ని అర్ధం చేసుకొని దాన్ని కార్యరూపంలోకి తీసుకు రావటంలో, వారు సిద్ధహస్తులు.

నేటి ఆర్థిక భౌతిక యుగంలో తనువు మరియు మనసులతో పాటుగా ధనసేవలో కూడా అధికంగా శ్రద్ధ చూపడం వారి వ్యక్తిత్వం, ప్రతి ఒకరు తమ వారి నీతి వంతమైన కష్టార్జితంలో కొంత మేరకు గురుసేవకు అర్పితం చేయాలని చేప్పావారు. 17వ తేది అక్టోబర్ నెల, 1966 సం॥రంలో వారు బ్రహ్మలీనమయ్యారు.

**మహారాష్ట్ర ప్రాదేశిక సంతుసమాగం**

**జనవరీ 24,25,26, 2014**

**స్థలం : సెక్టర్ 29 సెంట్రల్ పార్క్ ఎదురుగా,**

**ఖార్‌ఘర్ (క్రొత్త ముంబయీ) తాలుకా,పానెవేల్ జిల్లా**

**రాయగఢ్ మహారాష్ట్రలో**

**సద్గురుబాబా హరదేవసింగ్ జీ మహారాజు గారి**

**అనంతదయతో జరుపబడినది**

# తోటమాలి మొగ్గలు

– శ్రీలక్ష్మి, కోలమూరు

పూసిన పూలు మాలీ కోసెనేడు
నేటి మొగ్గలము రేపు పూలు కాగా
పూలకు నేడు చేటు, రేపు మనకు మాటూ
తలపోసినవి మొగ్గలు తీగనంటి

భావం: సమీపిస్తున్న తోటమాలిని చూసి మొగ్గలు విలపించాయి. విరబూసిన పూలు ఈ రోజు కోయబడ్డాయి. మనవంతురేపువస్తుంది. మృత్యువు ఆ లింగనం చేసుకోక తప్పదు. అనే చెట్టులోని మొగ్గలు విలపిస్తున్నట్లు చింతించాడు కబీర్ దాస్.

సాధుమహాపురుషుల్లారా మానవజీవితం మన ఆయుషు మొత్తం ఈ అనంత కాలంతో పోలిస్తే నీటి బుడగలాంటిది. ఈ మానవ దేహం ఒక కాలంలో కనిపించి మరొక కాలంలో అదృశ్యమువుతుంది జీవించే నాలుగు ఘడియలు శోభాయమానందగా కన్పిస్తాయి. అశాశ్వతమైన తన బ్రతుకు బొమ్మను సింగారించుకొనుటకు చేయరాని పనులు చేస్తాడు మానవుడు స్వార్థానికి స్థూలరూపంగా నిలుస్తాడు

మహాపురుషుల్లారా రాబోయే విపత్తును ఊహించలేక జన్మలను వృథా చేసుకుంటున్నాడు. ఏక్షణమైనను తనను కబళించేందుకు సిద్ధంగా వున్న మృత్యువును గూర్చి ఒక క్షణం కూడా ఆలోచించలేక పోతున్నాడు. తన ముందున్న పురుగులను మింగాలనే కప్ప ప్రయత్నిస్తుంటుంది. గాని తనను కబళించేందుకు సిద్ధంగా వున్న సర్పాన్ని గూర్చి యోచించదు. అలాగే మానవులు తన ముందున్న ప్రదర్శించబడిన అజ్ఞాన మనోహరదృశ్యాల్ని తిలకించడములో ఇంద్రియ భోగలాలసత్వమునందు చరించడములో మానవుడు తన కాలాన్నంటిని వృథా చేసుకుంటూన్నదేగాని తనను వెంబడిస్తున్న భయంకర మృత్యువును గూర్చి ఆలోచించలేక పోతున్నాడు.

సాధుమహాపురుషుల్లారా తోటమాలిని చూచి మొగ్గలు విలపించాయి కాని తోటమాలి విరబూసిన పూలను కోస్తాడేగాని మొగ్గలను కోయడు అలాంటప్పుడు పూలు విలపించాలి గాని మొగ్గలు దుఃఖించడం మెందుకు? అక్కడే వివేకం చోటు చేసుకుని యున్నది? ఏవిధంగానంటే నిన్నటి మొగ్గలే ఈనాడు పూలుగా మారాయి. మాలీ చేత కోయబడ్డాయి. మరి నేటి మొగ్గలు రేపు పూల వుతాయి. ఈనాడు పూలకు ప్రాప్తించిన గతే రేపు ఈనాటి మొగ్గలకు కూడా కల్గుతుంది. కనుక రాబోయే అపాయాన్ని ఊహించి ముదుచూపుతో మొగ్గలు చింతిస్తున్నాయి.

మహాపురుషుల్లారా మందు చూపుగలవారు ధన్యజీవులు ప్రతి వ్యక్తి కూడా సద్గురువును తెలుసుకుని బాల్యయవ్వనమందేబ్రహ్మజ్ఞానంపొంది స్వాస, నిష్వాసలతో చింతిస్తు సత్ సంగత్యం ప్రతినిత్యం చేసుకొంటూ శ్రవణం, మననం చేచి నిదిధ్యాసగా మార్చుకొని తరించాలి. ప్రతి తల్లి తన బిడ్డకి ఐదవ సంవత్సరాన్నే అక్షరాభ్యాసం చేయించినట్లు బాల్య, యవ్వనములలో బ్రహ్మజ్ఞానాన్ని సద్గురువును ఆశ్రయించి పొందమని బోధించాలి. అదే విధంగా

ఆతల్లి తన బిడ్డకి కౌమార వార్థక్యములు ఉన్నాయి. అని తెలియజేయాలి. మాలి రాకముందు మానవ జన్మ ఔన్నత్యమును తెలుసుకొన్న వారు ధన్యజీవులు

వేరు పురుగుచేరు వృక్షంబు చేరచు
చీడ పురుగు చేరు చెట్టు చేరచు
కుచ్చితుండు చేరు గుణవంతుని చేరుచుగా
విశ్వధాభి రామ వినుర వేమా.

మనం అందరం ఈ సత్యాన్ని గుర్తించి మన సద్గురువును హరదేవ్ సింగ్ మహారాజుగారి పాదపద్మములను ఆశ్రయించి బ్రహ్మ జ్ఞానం పొంది తరిద్దాము.

# ప్రేరణాదాయక ప్రసంగం

## సత్యం పలికి బందిపోటుల హృదయం కదిలించాడు

**– సాభార్, బాస్కర్**

బాల్యంలోనే తన తల్లి దండ్రులను పోగొట్టుకొన్న బాలుడు నిఖిల్ తన అమ్మమ్మ తోబాటు తీర్థయాత్రకు బయలుదేరాడు. గ్రామంలోని చాలా మంది నిఖిల్‌తో వుండిరి. యాత్ర ఒకసారి కాలిబాటన మరొక సారి ఎడ్లబండిపై సాగేది. అమ్మమ్మ నిఖిల్‌కి సదాచారము నైతిక బోధ చేసేది. నిఖిల్ తదనుగుణంగా ఆచరించేవాడు. యాత్ర చేస్తుండగా నిఖిల్ తన అమ్మమ్మ నుండి విడిపోయాడు. రోధించసాగెను. అకస్మాత్తుగా నలుగురు దివిటీలతో ఆ బాలుడి దగ్గరకు వచ్చారు. అందులో ఒకరు గద్దిస్తూ నువ్వెవ్వరు? ఇక్కడికి ఎలా వచ్చావని? అడిగారు. ఇతడు బందిపోటు అని నిఖిల్ గ్రహించాడు. లోపల భయపడుతు, దైర్యం తెచ్చుకొని తన పరిచయం చేసాడు. అమ్మమ్మ నుంచి విడిపోయిన విషయం చెప్పాడు. బంది పోటు సర్దార్ తన అనుచరులతో నిఖిల్‌ని సోదా చేయమని చెప్పాడు. వెతకగా ఏమీ లభించలేదు. బందిపోటు సర్దారు వదిలెయ్యమని చెప్పాడు కాని నిఖిల్ మాత్రం నా వద్ద ఏభై రూపాయిలు వున్నాయి. అమ్మమ్మకు చెప్పులు కొనడానికి నేను కూడబెట్టాను. పాత చెప్పులు తెగిపోయాయి. కొత్తవి కొనడానికి ఆమె దగ్గర డబ్బులేదు. గత రెండు సంవత్సరాల నుంచి చెప్పులు లేకుండ నడవటం వల్ల ఆమె కాళ్ళు వాసి పోయి, పుండ్లు పడ్డాయి. నేను అప్పటినుండి ఒక్కొ పైసా ఈ కారణానికి కూడా బెట్టినాను. అమ్మమ్మ అబద్ధం చెప్పొద్దని నేర్పింది. అందుకొరకు ఈ పైసలు వున్నాయి అని చెపుతూ నిఖిల్ తన టోపీలో వున్న జేబు తెరచి డబ్బుని బందిపోటు సర్దార్‌కి యిచ్చాడు. ఆ బాలుడి నిజాయితీని చూసి బందిపోటుల హృదయాలు ద్రవించాయి. తాము చేసిన పనికి పశ్చాత్తాపంచెందారు. వారు నిఖిల్‌కి డబ్బు తిరిగిఇచ్చేసి, అతని అమ్మమ్మ దగ్గరకు చేర్చారు. వారు స్వయంగా చెడు పనులు చేయమని సంకల్పించుకొన్నారు. సత్యము మరియు నిజాయితి నీతి అనే రెండు ప్రకాశస్తంభాలు చెడు మార్గంలో నడిచేవారిని మంచి మార్గం లోకి తీసుకొస్తాయి.

**– జి.కె.**

# పంచప్రమాణాలు - పంచగుణాలు

- కె. రాజేశ్వరి, కాళ్ళకూరు

1. సమర్పణభావం: ఈ శరీరము మనసు ధనము భగవంతునిగా భావించి ఉపయోగించుము కాని వీటితో అహంకారం పెంచుకొనకుము. సమర్పణ భావం కల్గి ఉండటమే ఈ ప్రమాణానికి గుర్తు ఉదా: శిలకు ఎన్నో దెబ్బలు వేస్తేగా ని శిల్పంగా తయారౌతుంది. అలాగే ఈ ప్రపంచములో భగవంతుడు నీకు ఏది ప్రసాదించినా సద్గురు ప్రసాదమగా భావించు. అదే సమర్పణ భావం కల్గి ఉండుట. నేను అనే అహంకారముమరణించాలి. అప్పుడే ఆత్మానందం పొందగలవు. నిష్కామభావనతో ఏ సేవ చేసినా ఆనందం. మన హృదయంలో భగవంతుని ప్రతిష్ఠించుకోవాలి. గురుమతిలోనే జీవించాలి "నేను" అనేది మరణిస్తే జీవనమే ఆనందం. హృదయంలో ఏదైతే భావనకల్గి ఉన్నాడో - అదే నోటితో చెప్పాలి. అదే కర్మరూపంలో ఆచరణ చేయ్యాలి. అదే స్థిత ప్రజ్ఞుడు నేను అనుకొన్నది జరిగినా గురుదేవునికృపే, లేక అనుకొన్నది జరగక పోయిన అది నామంచికే అని స్థిరంగా ఉండటమే. మొదటి ప్రమాణము గెల్చినా - ఓడినా నా గురుపాదాల చెంతుండే వాడేజ్ఞాని

2. విశాలత్వం: కుల, మత,జాతి, వేషం - భాషా వీటిని వేలెత్తి చూపకుండా, అందరిలో పరమాత్మను దర్శించినప్పుడే నీ హృదయం విశాల మవుతుంది. అప్పుడే ప్రేమ భావనతో ఉండగలవు. పుట్టుకతో కులంకాదు - గుణము ప్రధానం. మనిషిని - మనిషితో కలిపేదే ధర్మం - విడదీయు నది కాదు అనేది సిద్ధాంతం అప్పుడే వసుధైక కుటుంబము. ఒకే దేవుడు ఒకే మతం - మానవత్వ గుణాలు ప్రేరణకల్గించటమే ప్రధానం. కుల, మత జాతి లేకుండా, వేషభాషలనే, బేధభావం లేకుండా కలిసి మెలిసి జీవించి, ఒకరినొకరు ప్రేమించుకొనుట నేర్పుటయే వీరి సందేశం. సూర్యుడు, చంద్రుడు. నక్షత్రాలు పంచ భూతాలు అన్నీ అందరికొరకై నిర్మించబడినవి కాబట్టి మన అందరం ప్రేమతో, కరుణతో మెలగాలి. సంకుంచిత భావాలు వదలాలి అప్పుడే హృదయం విశాలత్వం అవుతుంది. ఉదా: భూమిలో నాటవలసిన విత్తనం కుండిలో నాటితే మొక్కగానే (పరిమితంగా) వుంటుంది. ఆ మొక్క చెట్టు రూపం దాల్చలంటే భూమిలో నాటవలసిందే అప్పుడే విశాలత్వాన్ని సంతరించుకొంటుంది. మహావృక్షం అవుతుంది. అదే విధముగా మహాపురుషుల హృదయాలు విశాలత్వం అవ్వాలి అప్పుడే ప్రేమ కల్గుతుంది. సా: డాక్టర్ వేషం వేసుకున్నంత మాత్రానా డాక్టర్ కాలేదు. డాక్టర్‌కి కావల్సిన జ్ఞానం (తెలివి) కల్గి ఉండాలి. ఒక హోటల్ వెళ్లినా, స్కూల్‌వెళ్లినా, షాపింగ్ వెళ్ళినా కులము ప్రసక్తి ఉండదు కానీ భక్తి విషయం వచ్చేసరికి కులము చూస్తాము. కానీ సద్గురువుకి కులముతో సంబంధంలేదు. జ్ఞానముతో సంబంధం కల్గి ఉంటారు. ఉదా: 50 సం॥ వయస్సుగల వ్యక్తి కారు నడుపుతున్నాడు కానీ సడన్‌గాకారు ఆగిపోయింది. ఎందువలనో అతనికి తెలియలేదు. మెకానిక్ 15

సం॥ వయస్సు గల చిన్న పిల్లవాడు కారులోపల సరిచేసాడు. వయస్సుతో పనిలేదు అందుకే బాబాజీ అంటారు. నాభక్తులు అందరూ వేరు వేరు జాతులు, కులాలు వేషా భాషాలు వేరైనా వారి అందరి హృదయాలలోనూ ఉండేది ఒకే భావన అదే ప్రేమ. ఒకే దృష్టి అదే జ్ఞానదృష్టి. దీనివలన పరమాత్మను దర్శించటం నామరూపాతీతస్థితికల్గుతుంది. బొమ్మలకొలువులో రకరకాల బొమ్మలు నామ రూపాలతో దర్శన మిస్తూ ఉంటాయి. ఆ బొమ్మలు ఒకే మట్టితో చేసినవే. ఈ జ్ఞానంలేనివాడు నామరూపాలుచూస్తాడు. వాటి రంగులను, హంగులను చూస్తాడు. దాని వెనక ఉన్న సత్యాన్ని గుర్తించినవాడే జ్ఞాని. నామ రూపాలు మాయఅనీ, అసత్యమనీ, నశించేవనీ, మహాత్ములు చెపుతున్నారు. అందులో వున్నది మట్టి ఒక్కటే అనీ గ్రహించిన వాడే జ్ఞాని. సా: కబీరు ఏకులం – రవిదాసు – మీరా – ఏ కులాలు – సాలెపురుగు – ఏనుగు ఏమతం – వానరుడైనా హనుమంతుడు ఏ జాతి. ఏది భగవంతుడు చూడలేదు. పంచభూతాలకు లేని బేధం మనకు ఎందుకు. అందుకే కుల, మత, జాతి వేషభాషలు వీటిని వేలుఎత్తి చూపకుండా అందరిలో పరమాత్మను దర్శించినప్పుడే నీ హృదయం (మందిరంగా) విశాలత్వం సంతరించుకొంటుంది. అప్పుడే ప్రేమభావనలో ఉండగలవూ

3. సహనం : ఇతరుల, ఆహార, పానీయ, వస్త్రధారణ విషయములకు ఎట్టి పరిస్థితిలలోనూ విమర్శించరాదు. ఏదిలభిస్తే అదే ప్రసాదంగా స్వీకరిస్తూ సహనంగా ఉండటమే ఈ మూడో ప్రమాణము. ఉదా: తొవ్వుట, దున్నుట భూమి సహిస్తుంది – నరుకుట – విరుచుట చెట్లు సహిస్తాయి. – కఠోర వచనాలు సాధువులు సహిస్తారు.

జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలు ఒడు – దుడుకులు వుంటాయి. ఈ నిరంకార ప్రభువుని కర్తగ భావిస్తూ సహించుతారు. అహంకార రహితులై వినయంగా ఉంటారు. సా: నేలలు మారూతూ వుంటే – అహారం మార్పు చెందుతోంది – వస్త్రాలు మార్పు చెందు తున్నాయి. కాబట్టి – ఎవరిని విమర్శించకుండా మన హృదయంలో సదాహరినామమే ఉండాలి.

4. కర్తవ్యం : గృహస్థాశ్రమంను వీడకు, సంఘమునకు భారం కారాదు. గృహమే ఆశ్రమంగా భావించినపుడు. అందులో వున్న వారిని దైవముగా భావించాలి. అప్పుడు ఏదిచేసినా గురుసేవ అవుతుంది. అప్పుడే శాంతి. అక్కడే దైవమునిలయమై ఉంటుంది. ఇల్లు వాకిలును వదలి దేశదిమ్మరై తిరగకుము. కష్టించి జీవించాలి ఇతరులపై భారం కారాదు భారం. ఉన్నదానితో తృప్తిని పొందు, గృహమును వదలకు భ్రమలలో కాలము గడపకు. ధర్మవ్యాదుడు పాండు రంగడు తల్లి తండ్రులనే దైవముగా భావించిసేవ చేసి కర్తవ్యంగా భావించారు. అటువంటి వారే పరమభక్తులు.

5. క్రమశిక్షణ: నీవూ సద్గురు ద్వార పొందిన బ్రహ్మజ్ఞానాన్ని సద్గురు ఆజ్ఞ లేకుండా ఎవ్వరికి తెలుపరాదు. అలా ఎవ్వరికి చెప్పకుండా ఉండటమే ఈ ప్రమాణం.

సా: ఈ ప్రమాణాలు ఏ శిష్యుడు ఆచరణ చేస్తాడో వారికి గురు ఆశ్వీరాదం వుంటుంది.

# విశ్వశాంతి ప్రార్థన

- దాట్ల విజయకుమారి, ఏలూరు పాడు

పూజ్యనీయమైన ఓ దివ్య స్వరూపా!

మా లోపలను వెలుపలను మీదను క్రిందను అంతటను నిండియున్న ఓ సర్వాంతర్యామీ! మా లోపల ప్రతి అణువు నందును ఇమిడియుండి మా నేత్రములకునేత్రము, కర్ణములకు కర్ణము, హృదయములకు హృదయము, మనస్సులకు మనస్సు, శ్వాసలకు శ్వాస, ప్రాణములకు ప్రాణము, ఆత్మలకు ఆత్మవై వెలుగొందు ఓ దేవా! ప్రేమైక మూర్తీ! నిన్ను తెలుసుకొను భాగ్యము ఇప్పుడు ఇచ్చుటనే మాకు ప్రసాదింపుము.

**ఓ తేజోమయ మూర్తీ!**

తూర్పు పడమరల, ఉత్తర దక్షిణముల,
ఈ విశ్వము నందంతటను అందరును
నీ దివ్య తేజస్సును గ్రహింతురు గాక!
ఓ సచ్చిదానంద స్వరూపా!
ప్రతి మానవ హృదయమునందును,
నానాజాతి మధ్యమునను
శాంతి సామరస్యములను ప్రతిష్ఠింపజేయుము.

**ఓ దేవా!**

ఇదియే మా మనఃపూర్వకమైన ప్రార్థన
లోకాస్సమస్తా స్సుఖినో భవంతు

ప్రార్థన అనగా అడుగుట కాదు. అనన్య భక్తి ద్వారా దేవునితో దేవుని సాన్నిధ్యమునందుంచును. మనస్సుని దేవుని యందు మేళవింపచేయుటయే ప్రార్థన. దేవునిపై మనస్సును స్థిరమొనర్చుటయే ప్రార్థన. దేవుని గురించి ధ్యానించుటయే ప్రార్థన తన్ను తాను దేవునికి పూర్తిగా సమర్పించుకొనుటయే ప్రార్థన. దైవత్వమనెడి నిశ్శబ్దమునందు మనసును మరియు అహంకారమును కరిగించుటయే ప్రార్థన ప్రార్థనచే జీవుడు దేవునియందు ఐక్యమగుట అనెడి గూఢావస్థను పొందును.

ప్రార్థనచే జీవాత్మ పరమాత్మవైపు ఊర్ధ్వముఖ మొనర్పబడును. అది దేవునిపై అతనడిగల ప్రేమ మరియు గౌరవము సూచించును. దైవమును ఆరాధించుటయే ప్రార్థన. దైవానుగ్రహం మనపై ప్రసరింపబడినప్పుడు మన కృతజ్ఞతలను అర్పించటమే ప్రార్థన.

ప్రార్థనే ధనుస్సు, ఆత్మయే బాణము బ్రహ్మయే లక్ష్యము. హృదయమును, మనస్సును మరియు ఆత్మ ద్వారా మానవుడు ఆధ్యాత్మిక శక్తులను ఆవాహన మొనర్చుటయే ప్రార్థన. ప్రార్థన ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక శక్తి, భూమ్యాకర్షణ శక్తి వంటి సత్యత దీనియందున్నది.

సర్వత్ర వ్యాపించి ఉన్న సర్వేశరుణ్ణి నిరంతరం తలచుకుంటూ ఆ ఎరుక ఒక రక్షణ కవచంగా భావిస్తూ ఆయన్నే జీవిత ధ్యేయంగా తలచి రోజూ, ఇంటా బయట కలుగు అనేక అనుభవాల ప్రభావం మన ప్రవర్తనలపై పడకుండా జాగ్రత్త పడాలి. మనస్సును బ్రహ్మముతో ఐక్యమును పొందించు దివ్య సాధనమే ప్రార్థన.

## భక్తిగీతం

- కె. సూర్యకళ, హైదరాబాద్

### హరదేవుని పుట్టినరోజు

ఈనాడే 23 ఫిబ్రవరీ హరదేవా నీపుట్టినరోజు
నీ, భక్తజనుల బ్రతుకు పంట పండినరోజు ॥ఈ॥
హరదేవుని దర్శనమే భక్తకోటికానందము
బాబాజీ చిరునవ్వే జగతికే ఒక అందం
చుక్కలు వేయెందుకు ఒక్క చంద్రుడే చాలు
మానవాళి నుద్దరించే మహనీయుడే పదివేలు ॥ఈ॥

రాజమాత తన యుడనై బ్రహ్మజ్ఞానాన్ని పంచావు
సేవ, సంగత్, స్మరణలతో తెలుసుకోమన్నావు
పూజ్యమాత పతిగా తండ్రివై వెలసావు
తను, మన, ధనములతో సేవ చేయమన్నావు
నీ బాటలో నడచిన దాసాన దాసులకు వెలుగు చూపవచ్చావు
బ్రతుకునేర్పవచ్చావు ॥ఈ॥

నిరంకార రూపమేనే చూపిన గురుదేవులు
ఆసత్యసాధనలోనే బ్రమలన్నీ బాపాలి
తనకు తాను పరులకెపుడు సేవచేయాలి
ఆసేవయే ఎప్పుడూ నిష్కామముగా వుండాలి.
ప్రేమతో ఉండాలి ॥ఈ॥

---

**వరుస : ఈనాడే బాబూ నీపుట్టినరోజు...**

# భక్తిగీతం

-సూర్యకళ, హైదరాబాద్

## సాధుపురుషులతో

సాధుపురుషులతో ...... సత్సంగ భాగ్యము
ఇలమాకొసగే ...... గురువే దైవము
నా మనసెంతో ...... పులకించిపలికేనులే (సాధు)

మధుర మోహన ...... గురుదివ్యలీల
తరచి చూడగ ...... ఆనందమేగా
గురువే బ్రహ్మము ...... గురువు మాటేవేదము
అనుసరించి తరియింతులే ...... (సాధు)

నిత్య నిర్మల నిరంకార బాబా
సాధుపురుషుల యదనేలినావ
సుఖములొసగే ఓ జ్ఞానదాత
శరణు శరణంటీ గురుదేవారా (సాధు)

కనుల ముందున్న నిరంకార తేజం
గురుని కరుణతో తొలగింది మోహం
ఉన్నవాడు నను కన్నవాడు
ఇంట బయట నన్నేలేదు (సాధు)

ధర్మస్థాపనకి అరుదించెదైవం
గురుని రూపాన వికసించే తేజం
నిర్గుణ బ్రహ్మనిరంకార దేవ
తలచి తలచి మది ప్రకాశించేలే ...... (సాధు)

# భక్తిగీతం

-సి. హెచ్. జ్ఞానేశ్వరి, తెనాలి.

**పిల్లలూ దేవుడూ చల్లనివారే (మాదిరి)**

అవనిలో ధర్మమూ నెలకొల్పంగా
అవతరించినారు శ్రీహరదేవ్ బాబా
సాధుసంతులందరికీ సద్గతులీయా
తనుమానవ రూపంతో వచ్చే సద్గురుగానూ ॥అవనిలో॥

1. మాయామోహితులైన - మూఢ జీవులూ
ఈ అరిష డ్వర్గమున చిక్కివ్యధలుచెందుచూ
సద్గురునీ శరణుకోరు - ధన్యజీవులు
నాశరహితుడైన ప్రభుని పొందగలరులే ॥అవనిలో॥

2. మానవ జీవితలక్ష్యం - ప్రభునిచేరటం
దీనికుండాలీ ఎనలేని - తీవ్ర సాధన
సాధనలోనే పెరగాలి దైవ గుణములు
ఈ గుణములతో ఎదగాలని గురుని వాక్యము ॥అవనిలో॥

3. అణువు అణువు నిండి ఉండె పరబ్రహ్మము
ఆ బ్రహ్మతేజములోనే మనకు జీవనం
సత్యంతోకలుపువారు - పూర్ణ గురువులు
ఆ తత్వయోగి హరదేవులు - వారికి శరణం ॥అవనిలో॥

# భక్తిగీతం

-సి. హెచ్. జ్ఞానేశ్వరి, తెనాలి

## నీవు లేక వీణా (మాదిరి)

దైవతత్వమేదో - మాకు తెలిపినావు
జ్ఞాన మార్గమ్ములో - మమ్మునిలిపినావూ ॥దైవతత్వ॥

దివ్యమైన ప్రేమా - నిండివున్న మదిలో
దైవశక్తితానే - ఉద్భవించు గాదా
ఎంతసంపదున్నా - దైవ సంపదేమిన్న
ఇదేకదా చేర్చును - దైవ సన్నిధానం ॥దైవతత్వ॥

నిష్కామ కర్మ - నిస్వార్థసేవా
ఆ చరణతోనే - మనిషి జన్మధన్యం
జ్ఞాన వైరాగ్యములే - శాంతి నందించు
ఇవే ఇవే మాకు మీ ఆదేశాలు ॥దైవతత్వ॥

అందరిలో ఉంది - ఆత్మస్వరూపం
బయట ఉంది అంతా పరమాత్మరూపే
మానవాళికంతా - ఇది తెలియాలనీ
పదే పదే మాకు మీ దివ్య సందేశం ॥దైవతత్వ॥

**భూమి స్వరూపం మనం తీర్చి దిద్దుదాము**
**మానవత్వాన్ని పరిమళించుదాము**
**- నిరంకారీ బాబాజీ**

# మానవుడు మహోన్నయుడు కావాలంటే గురువు అవసరమా?

– జి.యం. రావు, భరత్‌నగర్ కాలని, హైదరాబాద్

మన శాస్త్రాలలోపురాణ గ్రంధాలలో గురువుకి అధికమైన ప్రాధాన్యత ఇచ్చారు గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వర, గురుసాక్షాత్ పరబ్రహ్మ అన్నారు. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కూడా చేయలేని పనిని గురువు చేస్తాడని తెలియచేసిననారు. గురువు శుద్ధుడు, పాపరహితుడు, పుణ్యాత్ముడు, తపస్వి, పరోక్షజ్ఞాని భక్తుడు ఆచరించి చూపువాడు, దైవమును చూనే ద్రష్ట, బ్రహ్మ భౌతిక ప్రపంచాన్ని సృష్టిస్తే గురువు ఆధ్యాత్మిక ప్రపంచాన్ని సృష్టిస్తాడు. కాబట్టి గురువును బ్రహ్మతో పోలుస్తారు.

అన్ని జన్మలకన్నా మానవ జన్మ ఉత్తమైనదని దేవతలు కూడా ఒప్పు కున్నట్లుగా మన శాస్త్రాలు తెలియజేయుచున్నవి. మరిఅట్టి జన్మను సార్థకము చేసుకొనుట మన కనీస ధర్మమై ఉన్నది. జన్మమెత్తిన ప్రతి జీవి చనిపోవుట సహజం. జీవించే మధ్యకాలమును గురించి మానవుడు ఆలోచించుట చాలా అవసరం. బ్రతకటానికి తిండి కట్టడానికి బట్ట ఉంటానికి ఇల్లు ఎంత అవసరమో, ఆదర్శ ప్రాయమైన జీవితానికి గురువు కూడా అంతే అవసరం. మనకు చాలా మంది గురువులున్నారు వారిలో మొదటి గురువు తల్లి రెండువ గురువు తండ్రి మూడవ గురువు మన జీవిత పరమావధిని గురించి తెలియజేయటమే గాక ఉత్తములుగా జీవించుటకు సత్‌సాంగత్యములు చేయుటకు ఉత్తమమైన గురువు ఎంతో అవసరము మనము ఎన్ని గ్రంధాలు చదివినా, ఎంత కావాలి. అంతే కాదు ప్రతి విషయములోను, ప్రతి పనిలోను మనకు సహకారమందించే గురువు కావాలి. దైవం మానుషరూపేణా అన్నారుకదా! భగవంతుడు తనను నమ్ముకున్న భక్తులప కృపా కటాక్షాలను సూటిగా కాకుండా రకరకాలగా గురుదేవుల ద్వారా సత్‌పురుషులు ద్వారా అందిస్తూ ఉంటారు. గురువు తన శిష్యుడు జ్ఞాన సంపన్నుడయ్యే వంరకు వదిలిపెట్టే సమస్యలేదు. కాబట్టి ఆదర్శ ప్రాయమైన జీవితానికి ఉత్తముడైన గురువు అవసరం. గురువును సామాన్యమైన వ్యక్తిగా భావించరాదు. సృష్టిలో మానవునికి భగవంతుడు ప్రసాదించలేని దానిని గురువు తన శిష్యునికిచ్చి కాపాడగల సమర్థుడు. సద్గురుని కృపను పొందిన సామాన్యమైన వ్యక్తి మహనీయుడుగను. సద్గురు ఆశీర్వాదమున్న మానవుడు ఏ కార్యము తలపెట్టిన సఫలీకృతుడు కాగలడు. సద్గురువు నీ వెంటనే ఉన్నాడును నమ్మకము నీకున్న ఏ పరస్థితులలోను పతనము చెందే అవకాశము కలుగనేరదు.

మనసు చెప్పినట్లు వినక సద్గురుని ఇచ్చాను సారము నడుచుకొను మానవుడే బుద్ధి మంతుడగును, సంఘములో గౌరవనీయుడుగను. భక్తి ప్రవత్తులులో జీవితాన్ని గడిపి అంతిమమున భగవత్ సన్నిధిని చేరుటకు మార్గము సులభతరమగును. తనవు, మనసు ధనము సర్వస్వమును సద్గురుని పాదపద్మముల చెంత సమర్పంచినవాడు. నిత్య జీవితానందమును పొందును. ఈ విధముగా

జీవితమూ సంసారమనే సాగరములో నడపగల భక్తి తత్పరలలో కూడిన మానవుడు మనవోన్నతుడు కాక మరేమవగలడు? లోకులను ఆశ్రయించిన మానవుడు ఎల్లప్పుడు దాస్యజీవితమును అనుభవించవలసిన పరిస్థితి ఏర్పడును. అట్లుగాక గురువుతో సన్నిత సంబంధమేర్పచుకున్న భగవంతుని సన్నిధికి తీసికొని పోగల ద్రష్ట. నీళ్ళను చేప ప్రేమించు రీతి సుందర రూపమును ప్రేమించుము. నీవు ఒక్క సంవత్సరములో చేయుచున్న పనిని సద్గురువు ఒక్క రోజులో చేసి చూపించగల శక్తి వంతుడు. గురువ ఆధ్యాత్మిక మాతా, పిత యనివేదశాస్త్రాలు ఘోషించు చున్నవి. సద్గురుని విడిచిన వారికి ముల్లోకములలో తావేదొరకదు. గురువు అవతార పురుషుడు. అట్టివారి ఆవిర్భం వల్ల పుడమి పులకరిస్తుందన్న మాట జగమెరిగిన సత్యం. అజ్ఞాన మనే అంధకారాన్ని పోగొట్టి జ్ఞాన జ్యోతిని దర్శింపజేసే వాడే గురువు. గురుశబ్దం ఎల్లప్పుడు స్మరించినందువల్ల జీవితము యొక్క లక్ష్యము సఫలమగును. గురువును మనసా, వాచా, కర్మణా నమ్ముకొని ఆయన ఆజ్ఞాను సారము జీవితమునుగడుపు మానవుడు మహోన్నతుడు కాగలడనుటలో ఎట్టి సందేహము లేదు.

నిరంకారీ జ్ఞాన స్వరూపులు, సద్గురువులైన శ్రీబాబా హరదేవ్‌సింగ్ జీ మహారాజ్ గారు వారి శిష్యులకు నిరాకారుడైన. పరమాత్మను దర్శనము చేయించగల పుణ్య పురుషులు. వీరి శిష్యులు వారు చెప్పు ప్రవచనములను శ్రద్ధగా విని, అన్వయించుకొని సంసారమును ఎట్టి ఒడుదుడుకులకు, లోను కాకుండా సంఘములో గౌరవప్రదముగా బ్రతుకుచు ఫలానా వారి శిష్యుల మని చెప్పుకుంటూ గురువుగారి గొప్పతనమును చాటి చెప్పుచున్నారు. ఈలాంటి సద్గురువు లభించుట వారి శిష్యులు ఏ జన్మలోనోచేనుకున్న పుణ్య ఫలితమని భావించుచున్నారు. ఈలాంటి సత్‌గురువులు లభించిన మానవుడు ఉన్నత స్థితికి చేరుట తథ్యం.



# బ్రహ్మలీనం : శ్రద్ధాంజలి

**01-04-1932 గుంటూరు (రేపల్లెలో జన్మించారు రాష్ట్ర ప్రభుత్వ Librarian గా Job చేసి రెటైరయ్యారు.)**

**శ్రీ జి.ఎమ్.రావు గారు**

శ్రీ (గుంటూరు) (మస్తాన్) రావు గారు తమ 82వ సంవత్సరంలో నెలరోజులు దయబిటస్ వ్యాధితో బాధపడుతు 18-01-2014 శనివారం తమ నశ్వర శరీరాన్ని త్యజించి నిజగృహం నిరంకారములోకి చేరుకున్నారు. 2000లో బ్రహ్మజ్ఞానం పొందారు. గత 13 సంవత్సరాల నుంచి సద్గురుబాబా హరదేవసింగ్ జీ మహారాజు గారి ఆశీర్వాదం పొందిసత్ సాంగత్యం సేవా, స్మరణలో పాల్గొంటు, సద్గురు మహిమను తమ రచనల ద్వారా ప్రకటిస్తూ, తాను నివసించే, బాదామ్ ఎపార్టు మెంటులో ప్రతి శుక్రవారం సత్ సాంగత్యం నిర్వహించే వారు. వారి అంత్యక్రియలు పూజ్య మోహినీ అహుజాజీ (జోనల్ ఇన్‌ఛార్జ్ ఆంధ్రప్రదేశ్) మరియు అనేక సంతుజనుల సమక్షంలో జరుపుబడినవి. 22-01-2014 బుధవారం శ్రీమతి రమణ గారి అధ్యక్షతన శ్రద్ధాంజలి సత్‌సంగం జరుపబడింది.

వార్తావిశేషాలు

# నెలివాడలో మినీ సమాగం - ఒక రిపోర్ట్

- బి. రత్నాకర్, నెలివాడ

ది 25 డిసెంబరు 2013 బుధవారం ఉ॥ 10.00 గం॥ నుండి మధ్యాహ్నం 1.00 గం॥ల వరకూ విజయనగర్ జిల్లా నెలివాడలో విశాల మినీ సమాగం జరిగినది. ప్రతీ సంవత్సరం ఇదే రోజున బి. క్రిష్టాజీ రావు గారి కుటుంబ సభ్యులందరూ కలిసి ఈ సమాగమును నిర్వహిస్తూ వచ్చుట పరిపాటిగా జరుగుచున్నది.

ఈ సమాగమునకు అధ్యక్షత తాడే పల్లి గూడెం సంయోజకులు శ్రీ కొప్పిశెట్టి వెంకటేశ్వరావుగారు అధ్యక్షత వహించగా శ్రీ బి.రత్నాకర్ గారు వేదిక సంచాలన చేసిరి. దీనికి నెలివాడతో పాటు అన్నంరాజు పేట, మర్ది, చామలావల్లి గంగచోళ్ళపెంట, సోవలింగ పురం,క్రిష్ణాపురం, బోని, కశింకోట మరియు విశాఖ పట్నం నుంచి సుమారు 500 మంది భక్తులు పాల్గొనిరి.

శ్రీ వెంకటేశ్వరావు గారు తమ అధ్యక్షోపన్యానంలో ఇలా ప్రవచించిరి. నేటి మానవుడు తను ఆత్మస్వరూపుడని మరచి లౌకిక సంపదల కొరకు తపిస్తూ మాయలో పడి జీవితాన్ని వృధా చేసుకుంటున్నాడు. అమూల్యమైన నామధనాన్ని పొందుటలో విఫలం చెందుతున్నాడు. గాఢ నిద్రలోనున్న మానవుని లేపి మానవ జీవిత లక్ష్యాన్ని సాధించుటకు ఉపయోగపడు సత్య సందేశాన్నందించుటకు ఇటువంటి మినీ సమాగములు, సత్సంగములు ఎంతగానో ఉపయోగపడుచున్నవని అన్నారు. సమయపు సద్గురువైన నిరంకారీ బాబా హరదేవ సింగ్‌జీ మహారాజు గారు లోక కల్యాణార్థం మనదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ దివ్యమైన సత్యసందేశాన్నందిస్తూ ఆత్మను పరమాత్మతో కలిపి జనన మరణ చక్ర బంధ విముక్తులను చేయుట కొరకు నిర్విరామంగా శ్రమించుచున్నారు. ఆస్ఫూర్తితో గ్రామ గ్రామాలలోనూ నిరంకారీ భక్తులు ఇలా మినీసమాగముల ద్వారా గురు సందేశాన్నందించు ప్రయత్నంచేయుట కడు ప్రశంసనీయమని కొని యాడిరి"

ఇంకా అనేక మంది వక్తలు, గేయకారులు తమ ప్రసంగములు మరియు గీతముల ద్వారా నిరాకార పరమాత్మ మరియు సద్గురువు యొక్క గుణ గణాలను వినిపించారు.

విశాఖ పట్నం నుంచి వచ్చిన శ్రీ పి.వి.రావు గారు ఇటువంటి మినీ సమాగములు ప్రతి గ్రామములోనూ ఏడాదికి ఒకటి రెండు సార్లయినా నిర్వహిస్తూ ప్రచారముచేయుటలో మహాపురుషులు సద్గురు దివ్యసందేశాన్ని జనులందరికీ అందించు ప్రయత్నము చేసి సద్గురు కృపకు పాత్రులు కావాలని కోరారు.

# 66వ సంత్ సమాగము మొదటి రోజున మానవజాతికి సందేశము: సద్గురు బాబాజీ ద్వారా "మానవత్వపు గుణాలను (విలువలను) అలవరచుకుందాం"

-పి.వి. రావు, వైజాగ్

ఢిల్లీ 23 నవంబరు 2013 భారత దేశంలోని ప్రతీ ప్రాంతము వైజాగ్ మరియు విశ్వములోని అనేక దేశాలనుండి మిరిక్కడికి వచ్చారు. మావ సౌభ్రాతృత్వమును పెంపొందించుటకు మానవత్వపు విలువలను అలవరచుకొని జీవన యాత్ర సాగించుటకూ ప్రేరణనిచ్చుచూ శాంతి పూర్వకమైన జీవన విధానము ననుసరించుచూ లోకాని కొక సందేశము నందించుచున్నారు. మీరంతా భిన్నత్వంలో ఏకత్వపు రూపాన్ని మిరిక్కడ స్థాపించి చూపుచున్నారు. కేవలం ఇక్కడే కాకుండా మీరెక్కడెక్క ఉంటున్నారో అక్కడ ఈ ఏకత్వముతో జోడించబడియున్నారు. ఎవరైతే ఒకడే అయిన నిరాకారునితో జోడించడతారో వారు ఏకత్వ భావంతో కూడా వ్యవహరిస్తారు. అలా ఏకత్వ భావంతో వ్యవహరించుట వలన సమైక్య భావానికి బలం చేకూరుతుంది.

ఈ నవంబరు 16న అంతరాజ్జతీయ సహనశీలత్వదినమును జరుపుకున్నాము. మరియు తద్వారా మోటరు సైకిల్ ర్యాలీ రూపంలో ఈ సందేశాన్నందించుట జరిగినది. సహనశీలత్వం లేనిదే ఎన్నడూ శాంతిని స్థాపించుట జరగదు. ఎలాగైతే పూలు భిన్నమైన రంగు రూపములు కలిగిన వైనప్పటికీ ఒకే దండ లేదా గుచ్ఛములో అలంకరించబడునట్లు, వివిధ రూపములు కలిగి యుండినప్పటికీ ఒకదానితోకటి కలిగిపోవునటుల, ఒకరినొకరు మెచ్చుకొనుట, ఒకరినొకరు భరించుటవలె సహన శీలత్వ భావాలు జీవితంలో ఉండాలి. అందరి హృదయాల్లోనూ అటువంటి భావాలు రావాలి. అదే విధంగా మానవత్వపు విలువలను కూడా పెంపొందించుట జరుగుచున్నది. అవి ఇప్పుడు బలహీనపడుచున్నవి. జీవితంలో మానవత్వపు గుణాలకు, విలువలకు బలం చేకూర్చవలసి యున్నది, ఇందుకే మీరంతా ఈ సమాగము నందుపస్థితులైయున్నారు. వేలాది మైళ్ళప్రయాణించి, తపత్యాగ భావాలతో నిండియుండి మీ సంయోగము నిచ్చుచున్నారు.

మీరు దేశమును అఖండమునూ, బలవంతమైనది గనూ చేయుటయందు

मानवता के नाम संदेश

**मानवीय मूल्यों को अपनायें**



दिल्ली, 23 नवम्बर। देश के हर हिस्से और विश्व के अनेक मुल्कों से आप यहां पहुंचे हैं। मानव भाईचारे को बढ़ावा देने के लिए, मानवीय मूल्यों को अपना कर जीवन जीने की प्रेरणा देने के लिए लिए और शान्तिपूर्वक इस जीवन के सफर को तय करने के लिए। अनेकता में एकता का रूप आप यहां पर स्थापित करते हैं। केवल यहां ही नहीं क्योंकि आप सभी जहां-जहां भी रहते हैं, इस एक के साथ जुड़े हुए हैं और जो एक के साथ जुड़ जाता है वही फिर एकत्व के भाव से युक्त हो जाता है। एकत्व के भाव से युक्त हो जाने के कारण एकता को मजबूती मिलती है।

अभी 16 नवम्बर को ही अन्तर्राष्ट्रीय (सहनशीलता दिवस) मनाया गया और यहाँ पर एक बाईक रैली के रूप में यह संदेश दिया गया। असहनशीलता के साथ कभी भी शान्ति स्थापित नहीं हो सकती। जैसे कि फूल भिन्न रंगों-रूपो के होते हैं लेकिन एक क्यारी में सज जाते हैं। इसी प्रकार से यह अनेकता वाला रूप भले ही है लेकिन एक दूसरे को अपनाना, एक दूसरे की कद्र करना, एक दूसरे को बर्दाशत करना ऐसे सहनशीलता वाले भाव जीवन में आए, सभी के ह्रदय के ऐसे ही भाव बनें। इसी प्रकार से मानवीय मूल्यों को भी प्रमोट किया जा रहा है, जो मानवीय मूल्य आज कमजोर हो रहे हैं जीवन में, उनको भी मजबूती मिले, इसलिए भी आप इस समागम में उपस्थित हुए हैं। हजारों मीलों का सफर तय करके, तप-त्याग की भावना से भरपूर होकर अपना योगदान दे रहे हैं।

आप देश की अखण्डता, देश की मजबूती के लिए भी हमेशा ही योगदान देते चले आए हैं और ऐसी ही भावनायें आपकी बनी रहें और जिनकी नहीं हैं उनकी भी भावनायें बनें ताकि देश को भी तरक्की मिले, मजबूती मिले।

కూడా మీయోగ ధ్యానమిస్తూ వస్తున్నారు. అటువంటి భావాలు కలిగియుందురుగాక, అలాలేనివారు వారి భావాలను కూడా ఇదే విధంగా మార్చుకోవడం వల్ల దేశానికి కూడా అభివృద్ధి, పటిష్టత చేకూరగలదు.

(ఏక్‌నజర్ డిశెంబరు 16 నుండి 31 వరకూ)

## నిరంకారీ బాబా హరదేవ సింగ్ జీ గారు మహాత్మాగాంధీ సేవా మెడల్ ద్వారా సన్మానించబడినారు.

**– పి.వి. రావు.**



निरंकारी बाबा हरदेव सिंह जी महात्मा गाँधी सेवा मैडल द्वारा सम्मानित

दिल्ली, 25 नवम्बर। गाँधी ग्लोबल फैमिली ने महात्मा गांधी सेवा मैडल द्वारा निरंकारी बाबा हरदेव सिंह जी महाराज को सम्मानित किया है। यह मैडल उन्हे 66वें वार्षिक निरंकारी संत समागम के दौरान संस्था के उपाध्यक्ष पद्मश्री एस. पी. वर्मा द्वारा भेंट किया गया।

गाँधी ग्लोबल फैमिली राजनीति से दूर गांधी जी की प्रेम, शान्ति, सहनशीलता तथा अहिंसा पर आधारित विचारधारा को संसार भर मे विकसित करने का प्रयास कर रही है। गाँधी ग्लोबल फैमिली की कार्यकारिणी के सभी सदस्यों ने एकमत होकर यह मैडल बाबा जी की समाज के प्रति देन के लिए प्रदान करने का निर्णय लिया था।

सद्गुरु बाबा जी ने संस्था के प्रति धन्यवाद व्यक्त करते हुए कहा कि यह सम्मान भले ही उन्हें व्यक्तिगत रुप से दिया गया है परन्तु वह इसे सन्त निरंकारी मिशन के सभी भक्तों को समर्पित करना चाहेंगे जो दिन–रात मिशन के असूलों और मानवीय मूल्यों को बढ़ावा देने के लिए प्रयासरत रहते हैं। उन्होंने संस्था के प्रति इस बात के लिए भी आभार व्यक्त किया कि उन्होंने मिशन के इन असूलों की तरफ निगाह डाली और समाज के प्रति हमारी सेवाओं पर ध्यान दिया।

ఢిల్లీ 25 నవంబరు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వారు మహాత్మా గాంధీ సేవ మెడలు ద్వారా నిరంకారీ బాబా హరదేవ్ సింగ్ జీ మహారాజ్ గారిని సన్మానించారు. ఈ మెడల్ వారికి 66వ వార్షిక నిరంకారీ సంత్ సమాగము నందు ఆ సంస్థ ఉపాధ్యక్షులైన పద్మశ్రీ ఎస్.పి. వర్మాగారి ద్వారా బహూకరించడమైనది.

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజకీయాల కతీతంగా గాంధీ గారి ప్రేమ, శాంతి, సహన శీలత్వం మరియు అహింసలపై ఆధారపడిన విచారధారను లోకానికంతటికీ వ్యాపింపజేయు ప్రయత్నము చేయుచున్నది. గాంధీ గ్లోబల్ ప్యామిలీ యొక్క కార్యకర్తలంతా ఒకటై బాబాజీకి సమాజము కొరకు ఆయన అందించుచున్న సేవలకు గుర్తింపుగా ఈ మెడల్‌ను బహూకరించ నిర్ణయం తీసుకున్నారు. సద్గురువు బాబాజీ ఆసంస్థకు ధన్యవాదము లర్పిస్తూ ఇలా అన్నారు! ఈ సన్మానము సంస్థవారు నాకు వ్యక్తి గత రూపంలో అందజేసినప్పటికీ దీనిని నేను సంత్ నిరంకారీ మండలి యొక్క భక్తులందరికీ సమర్పించుచున్నాను. ఎందుకంటే వారు రేయింబవళ్ళు మిషను యొక్క విధానాలను మానవత్వపు విలువలను పెంపొందించుట కొరకు ప్రయాసలు పడుచున్నారు కనుక. వారు సంస్థ పట్ల దీనికి సంబంధించి కూడా కృతజ్ఞతలు వ్యక్తంచేస్తూ వారు నిరంకారీ మిషను యొక్క ఈ విధానాల పట్ల దృష్టి సారించుచూ సమాజం పట్ల మన సేవలయందు ధ్యానంపెట్టినందుకు వారిని అభినందించారు.



# నిరంకారీ మండల్ యొక్క మూల సిద్ధాంత (పంచప్రమాణాలు) ములు

1 తనువు, మనసు, ధనములను నిరాకార పరమాత్ముడిచ్చినవి.
వీటిని పరమాత్మునివిగానే భావించి వీటి యొక్క అహంకారం చేయ కూడదు.

2. జాతి, మతము, వర్ణముల యొక్క అహంకారం చేయకూడదు.

3. యే ఇతరుల అన్న, పాన, వస్త్రధారణలను విభేదించి కించపరచకూడదు.

4 గృహ స్థమునందుండాలి. వేషధారిసాధు, ఫకీరై సమాజంపై భారం కాకూడదు.

5 సద్గురువు ద్వారా ఇవ్వబడిన బ్రహ్మ జ్ఞానమును సద్గురువు యొక్క అజ్ఞ లేకుండ ఎవ్వరికి బయలు పరుచరాదు.

## మంగళాచరణం



హే! సమరథ్ పరమాత్మా! హేనిర్గుణ్ నిరంకార్
తూ కర్తాహై జగత్ కా, తూ సబ్కా ఆధార్

కణ్కణ్మే హై బస్ రహా, తేరారూప్ అపార్
తీన్ కాల్ హై సత్యతూ, మిధ్యాహై సంసార్

ఘట్ ఘట్ వాసి హే ప్రభూ! అవినాశి కర్తార్
దయాసె తేరీ హో సభీ, భవ్ సాగర్ సే పార్

నిరాకార్, సాకార్ తూ, జగ్ కే పాలన్ హార్
హైబే అంత్ మహిమా తేరీ, దాతా అపరంపార్

పరం పితా పరమాత్మా, సబ్ తేరీ సంతాన్
భలా కరో సబ్కా ప్రభూ, సబ్కా హో కళ్యాణ్



## ధునీ

తేరీ వోట్ సహారా తేరా తన్మన్ ఘోల్ గుమావా!
కహే అవతార్ తేరేహీ దాతా దిన్ రాతీ గుణ్గావా!
ఇక్ తూహీ నిరంకార్, ఇక్ తూహీ నిరంకార్!
మైహే సదా భూలన్హార్ - 2
తూహై దాతా భక్షన్ హార్ - 2
మేరే అవగుణ్ నా చితార్ - 2
ఇక్ తూహీ నిరంకార్, ఇక్ తూహీ నిరంకార్ !

తేరా రూప్ హై యే సంసార్ - 2
సబ్ దా భలాకరో కర్తార్ - 2
మేరీ మంగ్ హై యే దాతార్ - 2
ఇక్ తూహీ నిరంకార్, ఇక్ తూహీనిరంకార్!
మేరా డోలేనా ఇత్బార్ - 2
బక్షో శ్రద్ధా భక్తి ప్యార్ - 2
కరామై సంతాందా సత్కార్ - 2
ఇక్ తూహీ నిరంకారీ, ఇక్ తూహీ నిరంకార్!

# వృక్షము మరియు కట్టెలమ్ముకునే మనిషి

*ప్రేరక ప్రసంగం - రాధేలాల్ 'నవచక్ర'*

ఒక గ్రామం నుంచి వేరే డొంకతిరుగుడు దారిలో ఒక నీడనిచ్చే వృక్షముండెను. వేసవికాలంలో బాటసారులు ఆచెట్టునీడలో కొంతసేపు సేద తీర్చుకొని వెళ్ళే వారు. ఆ దారికి కిరువైపులా మరే వృక్షం లేకుండెను. అందరికి ఆచెట్టు చాలా ఉపయోగపడుచుండెను.

అదే కాకుండా ఆవృక్షపు కొమ్మలపై చాలా సంవత్సరాల నుంచి పక్షులు తమ గూడు కుట్టుకొని జీవించుచుండెను. అప్పుడు కట్టెలమ్ముకునే మనిషి తన గొడ్డలితో ఆ చెట్టును నరకపోవుచుండగా వృక్షం ఓ సోదరా కొంచెం ఆగు అన్నది.

ఆ మాటవిని కట్టెల మనిషి ఆగిపోయి ఏమిటి అన్నాడు. నన్నెందుకు నరుకుతున్నావు" చెట్టు అడిగింది. నాకు నీ అవసరముంది కట్టెల మనిషి అన్నాడు

చెట్టు:- నేను ఇతరుల అవసరాలను తీర్చడానికి నా జీవితమంతా అర్పిస్తున్నాను అన్నది.

అయితే ఏం? మనిషి అడిగాడు

నువ్వు స్వార్థపరుడవు కావొద్దు. చెట్టు పలికింది

నువ్వు చెప్పింది నాకర్థం కాలేదు మనిషి అన్నాడు

నీకు తెలసు. ఈ బాటలో నేనొక్క చెట్టునైయున్నాను. గ్రీష్మకాలంలో వచ్చేపోయే బాట సారులు నా నీడలో విశ్రాంతి తీసుకుంటారు. వారి అలసట తీరుతుంది. పశువులు గూడా నా నీడలో సేద తీర్చుకుంటాయి. అనేకమైన పక్షులు గూడు కట్టుకొని నా శరణములో వున్నాయి. ఇట్టి పరిస్థితులలో నన్ను కోసి నీ ఒక్కడివే నీ అవసరాలు తీర్చుకోవాలని చూస్తున్నావా. నీ వెంత స్వార్థపరుడవు నీ అవసరం తీర్చుకోవడానికి అందరి అవసరాలు చూస్తూ కళ్ళు మూసుకుంటున్నావు - భగవంతుడు నీకు కఠోరమైన శిక్ష వేస్తాడు' అని చెట్టు పలికింది.

కట్టెల మనిషి భయపడ్డాడు. చెట్టు పలికిన మాటలు అతనికి స్పష్టంగా అర్థం అయ్యాయి. అతను అన్నాడు నేను స్వార్థంతో అంధుడనయ్యాడు. సరియైన సమయంలో నాకళ్ళు తెరిపించావు. దీనికి నీకు చాలా చాలా ధన్యవాదాలు. ఇకనేను నిన్ను నరకను వెళ్ళుతున్నాను. మరుక్షణమే కొట్టే మనిషి ఇంటిదారి పట్టాడు

- జి.కె.

జీవితం సుగంధభరితం అవ్వాలంటే. మనసు పవిత్ర మవ్వాలి.
సంతులు జగతిలో లేకుంటే - కాలి, చచ్చెదరు జనులంతా

- నిరంకారీ బాబా

Registered with Registerer, Newspaper for India
RNI No. AP TEL/459/1999

FEBRUARY 2014
Hyd. Postal Regd. No. L11/RNP/HD 951/2012-14




A scene of inauguration of Samagam Sewa of the 66th Annual Nirankari Sant Samagam by Satguru Babaji in Samagam Ground Delhi. Rajmataji, Pujiya Mataji and organizers are also part of the scene



Shri Bhupinder Singh Huda, Hon'ble Chief Minister of Haryana seeking blessings of Satguru Babaji during the Samagam held in Chandigarh



Devotees paying rapt attention to the discourse of Satguru Babaji in a Samagam held in London (U.K.)

Posted at Hyderabad. Prescribed dates 7th & 8th
Dates of Publication : 27th & 28th
Advance Month